


హామీని అమలు చేస్తున్న ప్రభుత్వం మాది: పొన్నం 2లో..

నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

రిపోర్టర్లు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.
మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.
9100900918
9100900931

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | శనివారం | 12 - 07 - 2025 | సంపుటి : 1 | సంచిక : 40 | పేజీలు : 8 | వెల : 4/-

# సెప్టెంబర్ 17న ఏం జరుగుతుంది?



- ప్రధాని మోదీ రాజీనామా చేస్తారా?
- భారత్‌కు కొత్త ప్రధాని ఎంపిక తప్పదా?
- ఆర్ఎస్ఎస్ ఛీఫ్ మోహన్ భగవత్ రిటైర్మెంట్ వ్యాఖ్యల ఆంతర్యమేమిటి?
- మోదీని ఉద్దేశించి నవేనంటూ ప్రచారం
- 75వ పడికి చేరువలో భగవత్, మోదీ

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

రాజకీయ నేతలు ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలంటూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నాయి. దీనిపై కాంగ్రెస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే మోహన్ భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శలు గుప్పించింది. మోహన్ భాగవత్ గత బుధవారం నాగపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. 75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని

మిగతా 2వ పేజీలో..



# వర్సిటీల్లో పెత్తనం కోసం కేంద్రం యత్నం

- రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం
- బెదిరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బిజెపి పదవి
- దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు
- ఢిల్లీలో డిప్యూటి సిఎం భట్టి

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్‌రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన

మిగతా 2వ పేజీలో..



## రాజాసింగ్ రాజీనామాకు బీ'జేపీ' ఆమోదం

- పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాలు జారీ
- తక్షణమే అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో స్పష్టం
- హిందుత్వ పరిరక్షణకే బీజేపీలో చేరానన్న రాజాసింగ్
- పదవి ఆశించి రాజీనామా చేయలేదు
- చివరి శ్వాస వరకు హిందుత్వ కోసం పోరాడుతా
- ఎక్స్ వేదికగా స్పష్టీకరణ

2లో..

# హరీశ్‌రావ్.. హాజరీ!

- మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు
- కేబినేట్ నిర్ణయాలు.. అసెంబ్లీ ఆమోదించిన వివరాలు అందచేత
- కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పలతడక
- విమర్శలు గుప్పించిన మాజీమంత్రి



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడు సార్లు ఆమోదించారని హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమి షన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299

మిగతా 2వ పేజీలో..

# వారంలో ఆర్డినెన్స్ తేవాలి

- రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి
- బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్‌పై డిమాండ్
- ప్రభుత్వ తీరును గమనిస్తామని హెచ్చరిక



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీబిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్-9లో పెట్టాలి. దీని కోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ

మిగతా 2వ పేజీలో..



## కోయంబత్తూరు పేలుళ్ల కేసు

ఎట్టకేలకు ప్రధాన నిందితుడి పట్టివేత

1996 కోయంబత్తూరు బాంబు పేలుళ్ల కేసులో దాదాపు మూడు దశాబ్దాలుగా తప్పించుకుని తిరుగుతున్న ప్రధాన నిందితుడు, సీరియల్ కిల్లర్ సాదిక్ రాజా అలియాస్ -టైలర్ రాజాను ఎట్టకేలకు అరెస్టు చేశారు.

3లో..




## బిసి బిల్లుతో కవితకు ఏం సంబంధం

- ఆమె క్రెడిట్ కొట్టే ప్రయత్న మేందో
- ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ సందేహం

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు.. బీసీ బిల్లుకు ఏం సంబంధమని ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ సందేహం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడంపై ఆమె హడావుడి చేస్తుందంటూ మండిపడ్డారు. బీసీ బిల్లును సైతం కవిత హైజాక్ చేస్తుందని ఆరోపించారు. అయినా ఈ బిల్లు ఆమోదం పొందడంలో నీ పాత్ర ఏమిటంటూ కల్వకుంట్ల కవితను సూటిగా ప్రశ్నించారు. బీసీలపై ముసలి కన్నీరుకార్చడం మానేయాలంటూ ఆమెకు ఆది శ్రీనివాస్ హితవు పలికారు. లేని రం గులు పూసుకుంటే ప్రజలు

మిగతా 3వ పేజీలో..



## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

3లో..



## ప్రశాంత వాతావరణంలో ఉజ్జయిని బోనాలు

- ఉజ్జయిని బోనాలపై సమీక్ష
- 13న సిఎం పత్యేక పూజలు

ఆదివారం జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. భక్తులు కూడా సహకరించి బోనాలను ప్రశాంతంగా జరుపు కోవాలని అన్నారు.

3లో..

# లింకు లేకుండా రిజిస్ట్రేషన్!

- నిర్మాణం లేకున్నా ఇంటినంబర్ జారీ
- రూ.రెండున్నర కోట్ల విలువైన స్థలానికి అక్రమ రిజిస్ట్రేషన్
- క్షేత్రస్థాయిలో నిర్మాణం లేకపోయినా ఉన్నట్లు చూపిన వైనం
- ఫేక్ డాక్యుమెంట్లు.. అడ్డగోలు రిజిస్ట్రేషన్లు.. భారీగా చేతివాటం

**ఎల్బీనగర్ జోన్ ప్రతి నిధి- నేటి ప్రభాత సూర్య:**

సరూర్‌నగర్ మండలం, కర్మన్‌ఘాట్ రెవెన్యూ సర్వే నంబర్ 60లోని భూమిని 1980లోనే అప్పటి గ్రామ పంచాయతీ అనుమతితో లేఅవుట్ చేశారు. శ్రీరమణ కాలనీగా నామకరణం చేశారు. ల్యాండ్ ఓనర్లు అప్పట్లోనే ఆయా ప్లాట్లన్ని అమ్మేశారు. ఫేజ్-1లోని 19వ నంబర్ ప్లాటు ఖాళీగా ఉంది. 15 రోజుల క్రితం వరకు అందులో ఎలాంటి నిర్మాణం కూడా లేదు. ఫస్ట్ డాక్యుమెంట్ యజమాని వివరాలు ఆన్‌లైన్‌లో కన్పించక పోవడాన్ని గమనించిన ఓ ముఠా ఎలాగైనా దీన్ని కొట్టేయాలని నిర్ణయించింది. ఇంకేముంది పాతబస్తీ కేంద్రంగా పాతస్టాంపు పేపర్లపై ఓవృద్ధురాలి పేరున నోటరీ చేయించింది. ఆ తర్వాత రెవెన్యూ అధికారుల నుంచి ప్రొసిడింగ్స్ పొందింది. ఎలాంటి నిర్మా ణాలు లేని

మిగతా 2వ పేజీలో..



| Description of the Property | Registration Date Execution Date Presentation Date | Nature of Deed Market Value Consideration Value | Name of Parties Executant (EX) & Claimants (CL) | Vol/Pg No. CD No. Doct No./Year [Schedule No.] SRO |
|---|---|---|---|---|
| VILL/COL: KARMANGHAT/KARMANGHAT VILLAGE RESIDENTIAL W-B: 8-12 SURVEY: 60 PLOT: 19 HOUSE: 8-12-96/S/P19 EXTENT: 300SQ.Yds BUILT: 100SQ. FT Boundaries: [N]: PLOT NO 18 [S] PLOT NO 20 [E]: PLOT NO 48 [W]: 30' WIDE ROAD | (R) 20-05-2025 (E) 20-05-2025 (P) 20-05-2025 | 0101 Sale Deed Mkt.Value:Rs. 5115000 Cons.Value:Rs. | 1.(EX)KOTTA SAIDAMMA 2.(CL)KOMMITI RAJI REDDY | 0/0 4353/2025 [1] of SRO L.B.NAGAR(1527) |

పదిహేను రోజుల క్రితం కాలనీ వాసులంతా కలిసి ఖాళీ స్థలంలో నాటిన బోర్డు. కానీ అంతకు ముందే అందులో రెండు గదులు నిర్మించి ఉన్నట్లు ఇటు జీహెచ్ఎంసీ, అటు సబ్ రిజిస్ట్రార్‌ను తప్పుదోవ పట్టించిన ముఠా



3లో..

## కల్తీకల్లు బాధితుల్లో కిడ్నీ పేషెంట్లు

- కిడ్నీలు పనిచేయని వారు 9మంది
- నిమ్స్ హెల్త్ బులిటెన్ విడుదల

# ఆపరేషన్ సింధూర్‌పై విదేశీ మీడియా దుష్ప్రచారం

- భారత్‌పై పాక్ దాడికి ఒక్క ఆధారమైనా చూపగలరా
- లక్ష్యాలను ఛేదించడంలో భారత్ అసమాన ప్రతిభ
- ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో అజిత్ ధోవల్



**చెన్నై- నేటి ప్రభాత సూర్య:**

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో డోభాల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ లోపలకు

మిగతా 3వ పేజీలో..

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

**హామీని అమలు చేస్తున్న ప్రభుత్వం మాది: పొన్నం**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్లు- బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీల నోటి వద్ద ముద్ద లాక్కోవద్దని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. భాజపా బలహీన వర్గాలకు వ్యతిరేకమన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్తున్నాం. కులగణన నుంచి రిజర్వేషన్ల పెంపు వంటివి చట్టం చేసి కేంద్రానికి పంపే వరకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క,పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రివర్గ సహచరులు అందరం కృషి చేశాం. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి 42శాతం రిజర్వేషన్ల వరకు ఎక్కడా కాంగ్రెస్ పార్టీ తగ్గలేదు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యాయి. ఎవరూ అడ్డుపడొద్దు'అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

# జూబ్లీహిల్స్‌లో 5కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు

**ప్రారంభించిన మంత్రులు పొన్నం, వివేక్, తుమ్మల**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శుక్రవారం రూ.5 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లోని వెంగళ్‌రావు నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రులు వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నగరంలో బస్తీలు, కాలనీల అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో నేతలు తాము ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గాల్లో మాత్రమే వివక్షపూరితంగా అభివృద్ధి చేసుకున్నారని విమర్శించారు. హైదరాబాద్ పరిధిలోని నియోజకవర్గాలను అభివృద్ధి చేయడా నికి ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారి, ప్రజాప్రతినిధులు, మంత్రుల దృష్టికి తీసుకురావాలని కోరారు.కొంతమంది ఉపఎన్నికల సమయంలోనే ఇక్కడికి వస్తున్నారని పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

# వంతెన కూలిన ఘటన


**17కు చేరిన మృతుల సంఖ్య**

**గాంధీనగర్, నేటి ప్రభాత సూర్య :** గుజరాత్‌లోని వడోదర జిల్లాలో మహిసాగర్ నదిపై గంభీర వంతెన కూలిపోయిన ఘటనలో మృతుల సంఖ్య 17కి పెరిగింది. మరో ముగ్గురు వ్యక్తుల కోసం సహాయక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో పద్రా పట్టణానికి సమీపంలోని గంభీర గ్రామం వద్ద ఈ సంఘటన జరిగింది. ఆనంద్, వడోదర జిల్లాలను కలిపే నాలుగు దశాబ్దాల నాటి వంతెనలోని ఒక భాగం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి.


# లింకులేకుండా రిజిస్ట్రేషన్!

మొదటిపేజీ తరువాయి..

ఖాళీ స్థలానికి ఎల్బీనగర్ మున్సిపాలిటీ ఇంటి నంబర్ (8-12-96/ఎస్/పి19 సహా పీటీఐ నంబర్ 1040807278) నంబర్‌ను జారీ చేసింది. అంతేకాదు లింకు డాక్యుమెంట్లు, ఈసీ లేనప్పటికీ..ఎల్బీనగర్ సబ్‌రిజిస్ట్రార్ ఈ ప్లాటుకు గుట్టుగా రిజిస్ట్రేషన్ చేశారు. ఇందుకు పెద్ద మొత్తంలో అక్రమాలకు పాల్పడినట్లు తెలిసింది. కళ్ల ముందే ఖాళీగా కన్పిస్తున్న ఈ విలువైన స్థలం అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తున్న విషయం కాలనీ వాసులకు తెలిసి..ఇటీవల ఆందోళనకు దిగారు. ఖాళీ స్థలంలో కాలనీ పేరున బోర్డును కూడా ఏర్పాటు చేశారు. సబ్ రిజిస్ట్రార్ సహా ఎల్బీనగర్ డీసీపీకి కూడా ఈ అంశంపై ఫిర్యాదు చేశారు. అప్పటికే స్థానిక మీర్‌పేట్ పోలీసులతో, స్థానిక నేతలతో తనకున్న పరిచయాన్ని ముఠా సభ్యులు అడ్డుపెట్టుకున్నారు. ఖాళీ ప్లాట్లో బోర్డు నాటిన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులను పోలీసు స్టేషన్‌కు పిలిపించి ఉల్టా వారిపైనే కేసులు పెట్టిస్తామని బెదిరింపులకు దిగారు. ఇంకేముంది తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు అంతా కలిసి రూ.2 కోట్లకుపైగా విలువ చేసే ఈ ఖాళీ స్థలాన్ని ఓ అక్రమార్కుని కి కట్టబెట్టారు. అదేమంటే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఇచ్చిన పత్రాల ఆధారంగానే తాను రిజిస్ట్రేషన్ చేయాల్సి వచ్చిం దని, ఆ తర్వాత వచ్చిన ఫిర్యాదుల మేరకు చేసిన రిజిస్ట్రేషన్(డాక్యుమెంట్ నంబర్ 4353/2025) బ్లాక్‌లో పెట్టడం జరిగిందని ప్రస్తుత ఎస్ఆర్ ఓ చెప్పుతుండటం విశేషం. ఇదే ప్రాంతంలో ఇలాంటి ప్లాట్లు మరో 20 వరకు ఉన్నట్లు చెప్పుతుండటం గమనార్హం.



| Description of the Property | Registration Date Execution Date Presentation Date | Nature of Deed Market Value Consideration Value | Name of Parties Executant (EX) & Claimants (CL) | Vol/Pg No. CD No. Doct No./Year [Schedule No.] SRO |
|---|---|---|---|---|
| VILL/COL: KARMANGHAT/KARMANGHAT VILLAGE RESIDENTIAL W-B: 8-12 SURVEY: 60 PLOT: 19 HOUSE: 8-12-96/S/P19 EXTENT: 300SQ.Yds BUILT: 100SQ. FT Boundaries: [N]: PLOT NO 18 [S] PLOT NO 20 [E]: PLOT NO 48 [W]: 30' WIDE ROAD | (R) 20-05-2025 (E) 20-05-2025 (P) 20-05-2025 | 0101 Sale Deed Mkt.Value:Rs. 5115000 Cons.Value:Rs. 5115000 | 1.(EX)KOTTA SAIDAMMA 2.(CL)KOMMITI RAJI REDDY | 0/0 4353/2025 [1] of SRO L.B.NAGAR(1527) |



भारतीय गैर न्यायिक
एक सौ रुपये Rs. 100
रु. 100 ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA BM 717988

SALE DEED


THIS DEED OF SALE is made and executed on this the 20th Day of May, 2025, at S.R.O. L.B. Nagar, by:-

KOTTA SAIDAMMA, W/o. KOTTA GOPAL, aged about 75 Years, Occupation: House Hold, Resident of House No.9-01, Ganesh Colony, Puttapaka, Narayanapuram, Nalgonda - 508 253, T.S. (Aadhaar No.XXXX XXXX 1771)

(HEREINAFTER CALLED THE "VENDOR")

IN FAVOUR OF

KOMMITI RAJI REDDY, S/o. K. MALLA REDDY, aged about 44 Years, Occupation: Business, Resident of House No.8-12-96/58 WP, Sri Ramana Colony, Karmanghat Village, Saroor Nagar Mandal, Ranga Reddy District - 500 079, T.S. (Aadhaar No.XXXX XXXX 9299, PAN No.BDPPK6049E, Phone No.9396558555)



11. The land is not assigned land within the meaning of AP Assigned Land (prohibition of Transfers) Act.9 of 1977 and it does not belong to or under mortgage to govt. agencies/Undertakings. And there is no house or any constructions in the said site, if any structure is there the VENDOR maybe prosecuted under section 27 & 64 of Indian Stamp Act.

The Govt. Market value is Rs.51,15,000/- (Rupees Fifty One Lakhs Fifteen Thousand Only), and the Stamp duty is paid on Govt. Market Value.

SCHEDULE OF PROPERTY

ALL THAT THE House No.8-12-96/S/P19 (PTI No.1040807278), on Plot No.19, in Forming Part of Survey No.60, admeasuring 300.00 Square Yards, Equivalent to 250.08 Square Meters, having Plinth Area of 100.00 SFT with A.C.C. Sheets, Situated at KARMANGHAT VILLAGE, Saroor Nagar Revenue Mandal, Under G.H.M.C. L. B. Nagar Circle, Ranga Reddy District, at S.R.O. L.B. Nagar, and bounded by :

NORTH : Plot No.18,
SOUTH : Plot No.20,
EAST : Plot No.48,
WEST : 30' Wide Road.

and more clearly shown in the plan in RED annexed herewith.

ANNEXURE-1-A

1. Description of the Building : House No.8-12-96/S/P19, on Plot No.19,
2. Nature of the roof : A.C.C.,
3. Age of the Building : ____ Years,
4. land area : 300.00 Square Yards,
5. Built up Area particulars : 100.00 SFT.
6. Estimate of the Market Value of the Building : Rs.51,15,000/-

# ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

**పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భాజపా అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక విషయంలో అలిగిన రాజాసింగ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు తనను అనుమతించలేదని, అందుకే రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు.తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామాను తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి సంబంధించిన విషయంలో నొచ్చుకున్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆ సమయంలో రాజాసింగ్ తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశారు. లేఖను స్పీకర్ కు పంపించాలని కూడా సూచించారు. తెలంగాణ బీజేపీలో చాలా లోపాలు ఉన్నాయని.. కొంతమంది పార్టీలో ఎదగకుండా చేస్తున్నారని ఆయన ఆ సమయంలో వ్యాఖ్యానించారు. అలాగే కొందరు పార్టీ ప్రగతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తనకు మద్దతు ప్రకటించిన ముగ్గురు కౌన్సిల్ మెంబర్స్‌ను బెదిరించారని ఆయన అప్పట్లో ఆరోపించారు. తనను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేయనివ్వలేదని.. ప్రెసిడెంట్‌ను ఎవరిని చేయాలో ముందే నిర్ణయించుకున్నప్పుడు ఎన్నికలు ఎందుకు..? అని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు.

## హిందుత్వ రక్షణకే బిజెపిలో చేరా

- పదవి ఆశించి రాజీనానామా చేయలేదు
- చివరి శ్వాస వరకు హిందుత్వ కోసం పోరాడుతా
- ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పష్టీకరణ

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పందించారు. హిందుత్వాన్ని రక్షించాలనే లక్ష్యంతో బీజేపీలో చేరానని.. ఏ పదవి, అధికారం ఆశించి రాజీనామా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. చివరి శ్వాస వరకు హిందూ సమాజ హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని రాజాసింగ్ ట్వీట్ చేశారు.సరిగ్గా 11 సంవత్సరాల క్రితం నేను భారతీయ జనతా పార్టీలో చేరాను. ప్రజలకు సేవ చేయడం, దేశానికి సేవ చేయడం, హిందుత్వాన్ని రక్షించడం అనే లక్ష్యంతో నేను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నాను. బీజేపీ నన్ను నమ్మి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గోషామహల్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఇందుకు బీజేపీ నాయకత్వానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నా రాజీనామాను ఆమోదించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలనే కలతో పగలు, రాత్రి పని చేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను నేను ఢిల్లీకి తెలియజేయలేకపోవచ్చు. నేను ఈ నిర్ణయం ఏ పదవి, అధికారం లేదా వ్యక్తిగత ఆసక్తి కారణంగా తీసుకోలేదని స్పష్టం చేయాలనుకుంటు-న్నాను. నేను హిందుత్వానికి సేవ చేయడానికి పుట్టాను. నా చివరి శ్వాస వరకు హిందుత్వం కోసం పని చేస్తూనే ఉంటాను. హిందుత్వం, జాతీయత, సనాతన ధర్మాన్ని రక్షించడానికి నేను ఎల్లప్పుడూ పూర్తి భక్తి, నిజాయితీతో పని చేస్తాను. నా చివరి శ్వాస వరకు సమాజ సేవ, హిందూ సమాజ హక్కుల కోసం నా గొంతుకను వినిపిస్తూనే ఉంటాను. జై శ్రీ రామ్' అంటూ రాజాసింగ్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు.

# వర్సిటీల్లో పెత్తనం కోసం కేంద్రం యత్నం

మొదటిపేజీ తరువాయి..

చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుశీల్ కుమార్కు డిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- అయన వ్యాఖ్యానించారు.

# హరీశ్‌రావ్.. హాజరీ!

మొదటిపేజీ తరువాయి..

టీఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండి పడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నా రని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీఎం సీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు. సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశా రని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధిం చారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్‌రెడ్డి అజ్ఞానంతో మాట్లా డారని, తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవం త్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టులని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్టులను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ-ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.

# విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం

**బెంగళూరు :** కర్ణాటక ప్రభుత్వం విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. కర్ణాటక పబ్లిక్ స్కూల్స్ సహా ప్రభుత్వ పాఠశాలల్లో లోయర్ కిండర్ గార్టెన్ నుండి ప్రీ-యూనివర్శిటీ కోర్సు వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీసును ప్రకటించింది. శుక్రవారం ఉప ముఖ్యమంత్రి శివకుమార్ ఉచిత బస్సుపై ప్రకటన చేశారు.మారుమూల, వెనుకబడిన ప్రాంతాల పిల్లలకు ప్రయాణ ఖర్చులను తగ్గించడం, పాఠశాల హాజరును పెంచడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. ఈ సేవ విద్యార్థులు విద్యను పొందడాన్ని సులభ తరం చేయడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు, సమయపాలన, మొత్తం విద్యా పనితీరును మెరుగుపరుస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తుందని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదిగా.. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది! ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కర్ణాటక ప్రభుత్వ పాఠశాలల్లో రజెఏ నుండి ÷ఖఈ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ సిఎం శివకుమార్ చెప్పారు.

# సెప్టెంబర్ 17 ఏం జరుగుతుంది?

మొదటిపేజీ తరువాయి..

మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవు తాయనే విషయాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. 'ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పుర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రిటైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు. దేశ నాయకత్వంలో మార్పు రావాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటోంది. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని సంఘ్ భావిస్తోందని నాడు రౌత్ వ్యాఖ్యానించారు. అయితే, దీన్ని భాజపా కొట్టిపారేసింది. ఇప్పుడు భాగవత్ వ్యాఖ్యలతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది. ఈ ఏడాది సెప్టెంబర్ 17న ఏం జరగనుంది? ప్రధాని మోదీ రాజీనామా చేస్తారా? దేశానికి కొత్త ప్రధాని ఎంపిక ఆవశ్యకమేనా? అసలు మోహన్‌భగవత్ వ్యాఖ్యల్లో ఆంతర్యమేమిటి? అనేది వేచిచూడాల్సిందే.

# వారంలో ఆర్డినెన్స్ తేవాలి

మొదటిపేజీ తరువాయి..

తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందుకెళ్లక పోతే రైల్‌రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళులర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని, అయితే దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# బతుకుదెరువు కోసం గల్ఫ్‌కు వెళ్లి మృత్యువాత

**నిజామాబాద్- నేటి ప్రభాతసూర్య :** ఇందల్వాయి మండల కేంద్రంలోని గ్రామానికి చెందిన నీరడి భోజన్న (45) బతుకుదెరువు కోసమని 15 రోజుల క్రితం గల్ఫ్ దేశానికి వెళ్లాడు. అక్కడ మృత్యువు అతనిని అనారోగ్యంతో కాటేసింది. విషయాన్ని విన్న కుటుంబ సభ్యులు రోదనలతో విలపిస్తున్నారు.మృతునికి భార్య, కూతురు ఉన్నారు. మృతుడి తల్లి రోదిస్తూ దేశం కాని దేశంలో అనారోగ్యంతో మరణించిన తమ కొడుకు మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎంఎల్ఏ డాక్టర్ భూపతిరెడ్డి చొరవ చూపాలని వేడుకొంది. మృతుడు ఆర్థిక పరిస్థితుల వల్లనే దుబాయ్ బాట పట్టాల్సి వచ్చిందని అతని భార్య రోదిస్తూ తెలిపింది.. ప్రభుత్వం స్పందించి తమ కుటు-ంబానికి న్యాయం చేసేవిధంగా సహకరించాలని కుటు-ంబ సభ్యులు వేడుకొంటు-న్నారు.



# టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

**కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్**

**తిరుమల- నేటి ప్రభాత సూర్య :**

టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# కల్తీకల్లు బాధితుల్లో కిడ్నీ పేషెంట్లు

- కిడ్నీలు పనిచేయని వారు 9మంది
- హెల్త్ బులిటెన్ విడుదల చేసిన నిమ్స్

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



కల్తీకల్లు కారణంగా చికిత్స పొందుతున్న బాధితుల హెల్త్ బులిటెన్‌ను నిమ్స్ వైద్యులు విడుదల చేశారు. చికిత్స పొందుతున్న వారిలో కిడ్నీ బాధితులు సంఖ్య పెరుగుతోందని.. కిడ్నీ పనిచేయని వారి సంఖ్య 9 మందికి చేరిందని తెలిపారు. మరో ఇద్దరు బాధితులకు కూడా డయాలసిస్ చేయాల్సి పరిస్థితి ఉన్నట్లు- వెల్లడించారు. చికిత్స పొందుతున్న వారిలో 11 మంది ఆరోగ్యంగా నిలకడగా ఉన్నట్లు- వైద్యలు వెల్లడించారు. ఇంకో 12 మందిని అబ్జర్వేషన్లో ఉంచి చికిత్స అందిస్తున్నామని బులిటెన్లో పేర్కొన్నారు. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు- తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని(గురువారం) తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు- చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

# కోయంబత్తూరు పేలుళ్ల కేసు

**ఎట్టకేలకు ప్రధాన నిందితుడి పట్టివేత**

**బెంగళూరు- నేటి ప్రభాత సూర్య :**

1996 కోయంబత్తూరు బాంబు పేలుళ్ల కేసులో దాదాపు మూడు దశాబ్దాలుగా తప్పించుకుని తిరుగుతున్న ప్రధాన నిందితుడు, సీరియల్ కిల్లర్ సాదిక్ రాజా అలియాస్ -టైలర్ రాజాను ఎట్టకేలకు అరెస్టు చేశారు. కర్ణాటకలోని విజయపురలో తప్పుడు గుర్తింపుతో నివసిస్తున్న అతన్ని కోయంబత్తూరు పోలీసులు పట్టు-కున్నారు. చామరాజనగర్ జిల్లాలోని గుండ్లుపేటకు చెందిన సాదిక్ రాజా 1996 పేలుడు తర్వాత పరారీలో ఉన్నాడు. పోలీసు వర్గాల ప్రకారం.. నిందితుడు ఒకే చోట ఉండకుండా పలు రాష్ట్రాలకు మారుతూ తప్పించుకు తిరిగాడు. మొదట తమిళనాడు నుండి బెంగళూరుకు, తరువాత హుబ్బళ్లికి, చివరికి విజయపురలో స్థిరపడ్డాడు. గత 12 సంవత్సరాలుగా, అతను కూరగాయల వ్యాపారిగా పనిచేస్తూ, మారు పేరుతో నివసిస్తూ, తక్కువ ప్రొఫైల్ జీవితాన్ని గడిపాడు. అతను హుబ్బళ్లిలో ఒక స్థానిక మహిళను కూడా వివాహం చేసుకున్నాడు. ఇది అతను సమాజంలో కలిసిపోవడానికి మరింత సహాయపడింది. సాదిక్ రాజా 1996 కోయంబత్తూరు పేలుడులో పాల్గొనడమే కాకుండా.. మధురై, నాగూర్ పేలుళ్లతో సహా ఇతర ప్రధాన సంఘటనలలో కూడా పాత్ర పోషించాడని దర్యాప్తులో వెల్లడైంది. అతనిని గుర్తించకుండా ఉండటానికి.. తన పేరు, గెటప్, నివాసాన్ని మారుస్తూ తిరిగినట్లు- పోలీసులు నిర్ధారించారు. చివరికి.. కోయంబత్తూరు పోలీసులు పక్కా విశ్వసనీయ నిఘా సమాచారం ఆధారంగా రంగంలోకి దిగి అరెస్టు చేశారు. చివరి దశ వరకు విజయపురలోని స్థానిక పోలీసులకు కూడా వివరాలను దాచిపెట్టి, ఈ ఆపరేషన్ అత్యంత రహస్యంగా నిర్వహించారు. తమిళనాడు ఉగ్రవాద నిరోధక దళం, కోయంబత్తూరు నగర పోలీసుల సంయుక్త బృందం ఈ ఆపరేషన్‌కు నాయకత్వం వహించింది. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న ఒక సీనియర్ పోలీసు అధికారి మాట్లాడుతూ.. 'అరెస్టు నుంచి తప్పించుకునేందుకు సాదిక్ తన పేరు, నివాసాన్ని మార్చుకుంటూనే ఉన్నాడు. సంవత్సరాల తరబడి ట్రాక్ చేసిన తర్వాత, మేము చివరికి అతను ఉండే ప్రాంతాన్ని గుర్తించాం. విచారణ, ఇతర నిందితుల నుండి వచ్చిన ఇన్‌పుట్‌ల ద్వారా అతన్ని పట్టు-కున్నాం' అని చెప్పారు. సాదిక్ రాజాను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ కోసం తమిళనాడుకు తరలించారు. 29 ఏళ్లుగా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని పట్టు-కోవడంలో కీలక పాత్ర పోషించిన 2023లో స్థాపించబడిన ఉగ్రవాద నిరోధక దళాన్ని ముఖ్యమంత్రి ఎం కె స్టాలిన్ అభినందించారు.



# ప్రశాంత వాతావరణంలో బోనాలు

- ఉజ్జయిని బోనాలపై తలసాని సమీక్ష
- 13న సిఎం రేంవత్ రెడ్డి ప్రత్యేక పూజలు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



ఆదివారం జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. భక్తులు కూడా సహకరించి బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. శుక్రవారం మహంకాళి ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవారికి ఒడి బియ్యం పోసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మీడియాతో మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు మన అందరి పండుగ. గొప్పగా చేసుకుందాం. బోనాల సందర్భంగా ఎంతో చరిత్ర కలిగిన మహంకాళి అమ్మవారి దర్శనం, బోనాలు సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటు-న్నాం. 13న తెల్లవారుమున 3 గంటల నుంచే బోనాలు సమర్పించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు- చేశాం. భక్తులు క్యూ లైన్‌లలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నాం. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు- చేయడమే కాకుండా, వివిధ ప్రాంతాల నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పిస్తున్నాం. భక్తులకు తాగునీరు అందించేందుకు జీహెచ్‌ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారని చెప్పారు. ఉజ్జయిని మహాకాళి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. బోనాల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన తలసాని.. మాజీ ఎమ్మెల్యే ప్రసూనతో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు సరదాగా మాట్లాడారు. సికింద్రాబాద్ మహంకాళి బోనాల జాతరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ మహంకాళి ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాహనదారులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు ట్రాఫిక్ పోలీసులు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన మార్గంలోనే వాహనదారులు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పోలీసులు. జులై 13న సీఎం రేవంత్ రెడ్డి మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ,పోలీస్ , జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు- చేసిన ప్రజల సహకారం అవసరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు- చేశామన్నారు. లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవని చెప్పారు. ప్రజల మంచికొరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బోనాల పండగ సందడి కొనసాగుతోంది..రాష్ట్ర వ్యాప్తంగా బోనాల పండుగ వైభవంగా జరుపుకుంటారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బోనాల పండగ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా జరుపుకుంటారు. నెలరోజుల పాటు- జరిగే ఈ ఉత్సవాలతో నగరంలో అధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంటు-ంది. గోల్కొండ, లాల్ దర్వాజ, ఉజ్జయిని అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఆదివారం జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలతో పాటు- వైన్స్ లు కూడా క్లోజ్ చేయాలని ఆదేశించారు.

# హెసిఎ అవకతవకలపై లోతైన విచారణ

**నిందితుల కస్టడీకి సిఐడి పిటిషన్**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో చోటుచేసుకున్న ఆర్థిక అవకతవకలపై సీబీఐ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు 14 రోజుల రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో నిందితులను మరింతగా విచారించాల్సిన అవసరం ఉందంటూ, తెలంగాణ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ)మల్కాజ్‌గిరి కోర్టులో కస్టడీ పిటిషన్‌ను దాఖలు చేసింది. సీఐడీ తమ పిటిషన్‌లో నిందితులను 10రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని కోరింది. ఈ కస్టడీ పిటిషన్‌పై నేడు మల్కాజ్‌గిరి కోర్టు విచారణ జరిపనుంది. విచారణ అనంతరం కోర్టు తుది తీర్పు వెల్లడించనుంది. హెచ్‌సీఏ వ్యవహారాలపై




విచారణ చేస్తున్న సీఐడీ, అసోసియేషన్ పేరుతో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నట్టు గుర్తించింది. హెచ్‌సీఏకి వచ్చిన నిధుల దుర్వినియోగం, క్లబ్బులకు జరిగిన నిధుల కేటాయింపు, ఖర్చుల తీరును తేల్చే క్రమంలో అనేక అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రధానంగా హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు ఈ అవకతవకలకు కీలక సూత్రధారిగా వ్యవహరించినట్టు అధికారులు భావిస్తున్నారు. బీసీసీఐ, ఐపీఎల్ ఫ్రాంచైజీల నుంచి గత రెండు సంవత్సరాలలో హెచ్‌సీఏకి దాదాపు రూ.300 కోట్లు వచ్చినట్టు సమాచారం. ఈ మొత్తంలో ఎన్ని కలు, క్లబ్‌లకు నిధుల మంజూరు, ప్రాజెక్టుల కేటాయింపులపై అనేక ప్రశ్నలు నిలుస్తున్నాయి. ఈ అంశాలపై స్పష్టత కోసం సీఐడీ నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించాలని కోరుతోంది. ఈ కేసు నేపథ్యంలో హెచ్‌సీఏలో ఉన్న లోపాలను సమూలంగా పరిష్కరించాలని, ఆటతో నడిచే వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలని క్రికెట్ అభిమానులు ఆశిస్తున్నారు.

ఇదిలా ఉంటే.. ఐఈఆలో అవకతవకలపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఐఈఆ కేసు వివరాలు ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ రాసింది. రిమాండ్ రిపోర్టులు, వాంగ్మూలాలు ఇవ్వాలని లేఖలో సీఐడీని ఈడీ కోరింది. సీఐడీ నుంచి వివరాలు రాగానే కేసు ఈడీ నమోదు చేయనుంది.



# సత్ఫలితాలు ఇచ్చిన బడిబాట

**ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ హర్షం**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బడిబాట కార్యక్రమం సత్ఫలితాన్ని ఇచ్చింది. ఎందరో పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. వివిధ తరగతుల్లో మొత్తం 3.68 లక్షల మంది విద్యార్థులు సర్కారు బడుల్లో చేరారు. ఈ విషయంపై సిఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 'మన తెలంగాణ'తో పాటు- వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలను జత చేసి ఆయన ఎక్స్ వేదికగా తన సంతోషాన్ని తెలియజేశారు. పదేళ్ల చీకట్లను పారదోలి... ప్రభుత్వ పాఠశాలల్లో అక్షర జ్యోతులు వెలుగుతున్నాయి. పేద బిడ్డల చదువుల గుడులు అక్షర మంత్రోశ్చారణలతో పవిత్రతను సంతరించుకున్నాయి. సర్కారు బడికి గత పాలకులు వేసిన తాళాలు బద్ధలవుతున్నాయ. పాఠశాలల్లో కనిపిస్తోన్న ఈ గుణాత్మక మార్పు తెలంగాణ భవిష్యత్ గమనానికి సంకేతం. ప్రజా ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనం. ఈ అక్షర యజ్ఞంలో చేతులు కలిపిన ప్రతి ఒక్కరికి నా అభినందనలు' అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



# ఆపరేషన్ సింధూర్‌పై విదేశీ మీడియా దుష్ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

వెళ్లి విజయ వంతంగా 9 ఉగ్రవాద స్థావ రాలపై భారత సైన్యం దాడులు జరిపిం దని, ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని చెప్పారు. ఉగ్రవాదులు ఎక్కడున్నారనే కచ్చితమైన సమాచారంతో ఈ దాడులు జరిపామని చెప్పారు. భారతదేశ ఇంటెలి జెన్స్, కార్యాచరణ కచ్చితత్వాన్ని ఈ మిషన్ చాటిచెప్పిందని అన్నారు. కేవలం 32 నిమిషాల్లో ఈ ఆపరేషన్ పూర్తి చేసినట్టు చెప్పారు. భారతదేశ వ్యూహాత్మక ఆపరేషన్ విశ్వసనీయతను ప్రశ్నించే వారు భారత్ వైపు నష్టం జరిగిందని చెప్పే ఒక్క ఫోటోనైనా చూపించాలని సవాలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని



అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను డోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిం దూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చి తమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్ లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫోటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వ లేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగా నికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని డోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమ యంలో సుఖోయ్-30 ఎంకెఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయన్నారు. పాకిస్థాన్ సైన్యం ఢిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిప ణులను భారత బలగాలు గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థ మంతంగా పేల్చివేశాయని తెలిపారు.

# బిసి బిల్లుతో కవితకు ఏం సంబంధం

మొదటిపేజీ తరువాయి..

నమ్ముతారనేది వారి భ్రమని వ్యంగ్యంగా అన్నారు. కవిత మై డియర్ డాడీ అంటూ ఒక లేఖ రాసింది.. డాడీ మీరు ఇంటికి పరిమితం అయ్యారని కవిత అంటు-ందని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ఆది శ్రీనివాస్ శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ బిల్లు ఆమోదం పొందడం ద్వారా బీసీలు అందరూ సంబరపడి పండగ చేసుకుంటు-ంటే కవిత ఏదో కష్టపడినట్లు-గా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

రిజర్వేషన్ బిల్లు కేబినెట్ ఆమోదం పొందడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన జరిగిందని గుర్తు చేశారు. ఆర్డినెన్స్ తీసుకు రావడం బీసీల విజయమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లోని బీసీ నేతలంతా.. కాంగ్రెస్ పార్టీని అభినందించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు- ఆయన మంత్రి వర్గం కష్ట పడుతుందన్నారు.

ప్రతిపక్ష నేతగా ఉండి కూడా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గతంలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం నెరవేరుస్తుందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి బీసీ సంఘాలన్నీ మద్దతుగా ఉంటాయని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన బిల్లు.. కేబినెట్‌లో ఆమోదం పొందిన జులై 10వ తేదీ సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని ఆది శ్రీనివాస్ అభివర్ణించారు. అలాగే రాష్ట్రంలో శాస్త్రీయంగా కుల గణన జరిగిందన్నారు. బీసీ బిడ్డ కాకపోయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆ యా వర్గాల అభ్యున్నతి కోసం పోరాడుతున్నారని ప్రశంసించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీ క్యాంపెనర్‌గా పని చేస్తున్నారన్నారు. ఈ బిల్లును అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి సైతం పంపించామని గుర్తు చేశారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ ఉంటే.. దానిని 21 శాతానికి దింపిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే చెల్లిందని ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

# సంపాదకీయం

## మానవ వనరుల వినియోగంలో వైఫల్యం!

జనాభా పెరుగుదల అన్నది అభివృద్ధికి సూచిక కానేకాదు. జనాభా వల్ల వనరులు తగ్గుతాయి. ఆర్థిక భారం పడుతుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో జనాభా వల్ల ఖజానాపై అత్యధిక భారం పడుతుంది. ఎందుకంటే వీరందరికి పెన్షన్లు ఇవ్వాలి. కిలోరూపాయి బియ్యం పథకం అమలు చేయాలి. ఇంట్లో ఎందరు ఉంటే అంతమందికి బియ్యం ఇవ్వాలి. ఎందరుంటే అంతమందికి పెన్షన్లు ఇవ్వాలి. వీరుమాత్రం దర్జాగా ప్రభుత్వ పథకాలతో కాలక్షేపం చేస్తూ బలాదూర్‌గా తిరుగుతున్నారు. ఇప్పటికే ఏ రంగంలోనయినా కూలీల కొరత తీవ్రంగా ఉంది. జనాభా ఉన్నాకూలీలు దొరకని దేశం ఒక్క భారత్ మాత్రమే అయివుంటుంది. జనాభాను ఉపయోగించి వస్తూత్పత్తి చేసి, ఎగుమతులు చేయడం ద్వారా పటిష్ట ఆర్థిక విధానాలు అమలు చేసే ప్రణాళికలు భారత దేశంలోని ప్రభుత్వాల వద్ద లేవు. చైనాలాంటి దేశాలు అధిక జనాభాను కూడా ఆర్థిక ఉత్పత్తికి కేంద్రాలుగా ఉపయోగించుకుంటు న్నాయి. ప్రజలందరికి పని కల్పించి, వారితో వస్తూత్పత్తిని ప్రోత్సహిస్తున్నారు. దాంతో విదేశాలకు ఎగుమతులు పెంచి ఆర్థికంగా బలపడుతున్నారు. కానీ భారత్‌లో అది సాధ్యం కావడం లేదు. ఇప్పటికే వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. పనులు చేసేందుకు ఎవ్వరూ ముందుకురావడంలేదు. పనిచేయకున్నా పస్తులుండే పరిస్థితులు లేవు.

ఎందుకంటే ప్రభుత్వం ఏదోరకంగా ఏదో ఒక పథకంతో ఆదుకుంటోంది. లేదా రాజకీయ పార్టీల జెండాలు మోస్తే వారే మందు, బిర్యానీలు సరఫరా చేస్తుంటారు. ఇలా మానవవనరులను వృధా చేసుకుంటున్న ఏకైక దేశం భారత్ మాత్రమేనని చెప్పడంలో వెనకాడాల్సిన పనిలేదు. దీనికంతటికీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం. ఉచిత పథకాలతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అందువల్ల వారు పనిచయడానికి ఇష్టపడడం లేదు. ప్రభుత్వ పథకాలు ఏవేవి వస్తున్నాయో లెక్కలు కట్టి మరీ రాబట్టు కుంటున్నారు. దీంతో వారు కాయకష్టం చేయడానికి ఇష్టపడడం లేదు. భారతదేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా ప్రతిరంగంలోనూ కార్మికుల కొరత ఉంది. అందరూ వైట్ కాలర్జాబ్‌లే చేయాలనుకుంటున్నారు. స్వయం ఉపాధి రంగాలపై శ్రద్ధ చూపడం లేదు. ఆయా రంగాలకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాలు ఉండడం లేదు.


ఉదాహరణకు కోళ్ల పెంపకానికి డిమాండ్ ఉంది. అలాగే పాడిపరిశ్రమకు నిత్యం డిమాండ్ ఉంది. గొర్రెలు, చేపల పెంపకానికి కూడా డిమాండం ఉంది. ఈ రంగాల్లో స్వయం సమృద్ధితో ఉపాధి పొందవచ్చు. కానీ యువత అందుకు సిద్ధంగా లేదు. ఈ క్రమంలో జనాభా పెరగాలని రష్యా లాంటి దేశాలు ఆరాటపడు తున్నాయి. భారత్ లాంటి దేశాలు వద్దు బాబోయం అంటున్నాయి. కొన్ని దేశాలు ఇప్పటికే అధిక జనాభాతో సతమతమవుతూ.. జనాభా నియంత్రణ చర్యలు పాటిస్తున్నాయి. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణను కఠినంగా అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు ఆ నిబంధనను సడలిస్తున్నాయి. భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి. జనాభా పెరగాలని ఎపి సిఎం చంద్రబాబు లాంటి వారు కోరుకుంటున్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికీ జనాభా నియంత్రణకు ప్రాధాన్యమిస్తుండగా, దక్షిణాదికి చెందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు జనాభా పెరుగుదలను ప్రోత్సహించే దిశలో ఉన్నాయి.

ఈ నేపథ్యంలో జనాభా అనేది ప్రధాన సమస్య కాదని, ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళికలు లేకపోవడమే అసలు కారణమని తెలుస్తున్నది. జనాభా పెరగాలంటున్న చంద్రబాబు లాంటి వారివద్ద సరైన ప్రణాళికలు లేవు. ఉన్న జనాభాను ఎలా వినియోగిం చుకోవాలో తెలియదు. ఇప్పటికే ఖజానా భారంగా మారినా ఊరూరా పెన్షన్ల పంపిణీని జాతరలా కొనసాగి స్తున్నారు. ఇదంతా కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేస్తున్నదే తప్ప మరోటి కాదు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని, సరైన ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే దేశంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు. వస్తూత్పత్తని పెంచవచ్చు. వ్యవసాయక దేశమైన భారత్‌లో తిండిగింజలను పండించవచ్చు. వనరులను ఉపయోగించుకుని వ్యవసాయంలో ఆర్థిక విప్లవం తీసుకుని రావచ్చు. కానీ ఇలా ఆలోచన చేసే నేతలు దేశంలో లేరు. 140 కోట్ల జనాభాతో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, చైనా రెండో స్థానంలో ఉన్నది. జనాభా పెరుగుదల సమస్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణంపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది. వనరులను దెబ్బతీస్తుంది. పర్యావరణ విధ్వంసానికి కారణం అవుతుంది. అయితే సమర్థవంత మైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించవచ్చు. జనాభాను ఉపయోగించుకోవడం అన్నది నేతల సమర్థతకు పరీక్ష లాంటిది. అధిక జనాభా ఉన్నా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో అభివృద్ధిపథంలో దూసుకు పోతున్నాయి. అందుకు చైనా మన కళ్లముందు కనిపిస్తున్న ఉదాహరణ. అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. ప్రపంచంలో జనసాంద్రత పరంగా సింగపూర్ మూడో స్థానంలో ఉంది. ఈ దేశ వైశాల్యం 719.9 చదరపు కిలోమీటర్లు కాగా, చదరపు కిలోమీటర్‌కు 8,595 మంది నివసిస్తున్నారు. అధిక ఆర్థిక వృద్ధి, అత్యుత్తమ గృహనిర్మాణం, ఆరోగ్య సేవలతో ప్రపంచంలోనే ఈ దేశం అగ్రగామిగా ఉంది. జనసాంద్రత పరంగా చైనా ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని అమలు చేసి, దాదాపు 40 కోట్ల జనాభాను నియంత్రించింది. ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన ఆ దేశం జనాభా వనరులను సమర్థవంతం గా ఉపయోగించింది. ఫలితంగా చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో 35 ఏళ్లలోపు యువ జనాభా 65 శాతం ఉంది. ఈ జనాభాను పనివిధానంలోకి మారిస్తే అద్భుతాలు సాధించవచ్చు. ఇది సరైన ప్రణాళికతో ఆర్థిక వృద్ధికి దోహదపడు తుంది. ఎగుమతి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. అయితే ఇప్పటి వరకు ఏ రాష్ట్రం లేదా కేంద్రం ఇలాంటి ఆలోచనలు చేయలేదు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానం కనుక అటువైపే ప్రణాళికలు ఉంటున్నాయి. ఈ దుస్థితి పోవాలంటే జనాభాను తగ్గించుకోక తప్పదు.

# కొత్త పుంతలు తొక్కుతున్న ఆవిష్కరణలు

జపాన్‌లో అద్భుత ఇంటర్నెట్ ఆవిష్కరణ

**నేటి ప్రభాత సూర్య, ఇంటర్‌నెట్ డెస్క్:**



ఆవిష్కరణలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎప్పుడు ఎలాంటి ఆవిష్కరణలు వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఎఐతో ప్రపంచం అంతా మారిందనుకుంటున్న వేళ అన్నింటా అద్భుతాలు ఆవిష్కృతం అవుతున్నాయి. బుల్లెట్ రైళ్లు, అత్యుత్తమ ఎయిర్‌పోర్టులు చూస్తున్నాం. రోబోలతో మొత్తం ప్రపంచ గతి మారుతోంది. వైద్య రంగంలోనూ ఆవిష్కరణలుకొత్త పుంతలు తొక్కిస్తున్నాయి. ఈ క్రమంలో అధునాతన సదుపాయాల్లో ముందుండే జపాన్ ఇప్పుడు మరో అద్భుతాన్ని ఆవిష్కరించింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆ దేశ పరిశోధకులు అభివృద్ధి చేశారు. సెకనకు 1.02 పెటాబిట్స్ స్పీడ్‌తో పనిచేసే ఈ ఇంటర్నెట్‌తో.. కేవలం రెప్పపాటులో నెట్‌ఫ్లిక్స్ లైబ్రరీలో ఉన్న డేటా మొత్తాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిరూపించారు. అమెరికాలో ఉన్న సగటు ఇంటర్నెట్ కనెక్షన్ల కంటే ఇది 3.5 మిలియన్ రెట్ల వేగవంతమైనదని అంటున్నారు. ప్రత్యేక ఫైబర్ ఆప్టిక్ కేబుల్ సాయంతో జపాన్ ఈ వేగవంతమైన నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసింది. ఇందుకోసం పరిశోధకులు ట్రాన్స్‌మిటర్లు, రిసీవర్లు, 19 లూపింగ్ సర్క్యూట్లను వినియోగించారు. ఈ లూపింగ్ సర్క్యూట్ ఒక్కోటి 86.1 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ లూప్స్ నుంచి సిగ్నళ్లు వెళ్లి డేటాను అందిస్తాయి. దీని సాయంతోనే సెకనుకు 1808 కిలోమీటర్ల దూరం వరకు డేటాను పంపించేందుకు వీలు లభిస్తుందని తెలిపింది. ప్రస్తుతానికి ఈ ఇంటర్నెట్ గృహ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కన్పించట్లేదు. ప్రభుత్వాలు, డేటా సెంటర్ ఆపరేటర్లు, టెలికాం సంస్థలు దీన్ని వినియోగించుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 6జీ నెట్‌వర్క్, తర్వాతితరం సముద్రగర్భ కేబుళ్లకు ఈ జపాన్ ఇంటర్నెట్ ఓ మోడల్‌గా నిలవనుంది. జపాన్ నేషనల్ ఇనిసిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తమ వెబ్‌సైట్‌లో పేర్కొంది.

ఇక భారత్‌లోని సగటు ఇంటర్నెట్ స్పీడ్‌తో పోలిస్తే దీని బ్రౌజింగ్, డౌన్‌లోడింగ్ వేగం 16 మిలియన్ రెట్లు ఎక్కువని తెలిపింది. ఎన్ఐసీటీలోని ఫొటోనిక్ నెట్‌వర్క్ లాబో రేటరీ టీమ్, సుమితోమో ఎలక్ట్రిక్ అండ్ యూరోపి యన్ పార్ట్‌నర్స్‌తో కలిసి జపాన్ ఈ ఇంటర్నెట్‌ను అభి వృద్ధి చేసింది. ఈ ఇంటర్నెట్‌తో కేవలం ఒక్క సెకను లోనే ఇంగ్లీష్ వికీపిడియా మొత్తాన్ని 10వేల సార్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. సాధారణంగా ఈ వికీపిడియా స్టోరేజీ 100 జీబీ వరకు ఉంటు-ంది. ఇక, కొత్త ఇంటర్నెట్‌తో ఒక్క సెకనులోనే 8కే రిజల్యూషన్‌తో ఉన్న వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని జపాన్ పరిశోధకులు చెబుతున్నారు.

# రష్యా నుంచి చమురు దిగుమతులు

- ఓ రకంగా ప్రపంచ ఆర్థికానికి మేలు జరిగింది
- కేంద్ర పెట్రోలియ శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి

**న్యూఢిల్లీ, నేటి ప్రభాత సూర్య :**



రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్ ప్రపంచానికి మేలు చేసిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి తెలిపారు. ఓరకంగా భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు చేసిందని అన్నారు. లేదంటే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఆకాశన్నంటేవని తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగిస్తున్న రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై అప్పట్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీనిపై భారత్ ఎప్పటికప్పుడు స్పష్టతనిస్తూనే ఉంది. తాజాగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్‌పురి దీనిపై మరోసారి స్పందించారు. రష్యా చమురును ఎన్నడూ ఆంక్షల పరిధిలోకి తీసుకురాలేదు. కేవలం దాని ధరపై మాత్రమే పరిమితి విధించారు. రష్యా నుంచి డిస్కౌంట్లో వచ్చిన చమురును భారత్ కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ మార్కెట్లకు మేలే జరిగింది. లేదంటే చమురు ధరల మోత మోగేదని పురి అన్నారు. ఇక, ప్రపంచవ్యాప్తంగా రోజుకు 97 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అవు తోంది. ఆంక్షల కారణంగా ఇందులో 9 మిలి యన్ బ్యారెళ్ల సరఫరా ఒక్కసారిగా ఆగిపోతే.. ప్రపంచ వినియోగంలో 10శాతం తగ్గించు కోవాల్సి వస్తుంది. అది అసాధ్యం. అప్పుడు సరఫరా తగ్గడంతో బ్యారెల్ చమురు ధర 120-130 డాలర్లకు పెరిగేదని కేంద్రమంత్రి వివరించారు.

# ఇంధన సరఫరా స్విచ్‌లు ఆఫ్ అయ్యాయా?

**నేటి ప్రభాత సూర్య, ఇంటర్‌నెట్ డెస్క్:**

ఎయిరిండియా ప్రమాదంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం



ఎయిర్ ఇండియా విమానం ఏఐ-171 ప్రమాదంలో ఇంధన సరఫరా స్విచ్‌లను ఆఫ్ చేసినట్లు సందేహాలను వ్యక్తంచేస్తూ అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. విమానం గాల్లోకి ఎగిరే సమయంలో స్విచ్‌లు సాధారణంగానే ఉన్నట్లు వాల్‌స్ట్రీట్ చెబుతోంది. అవి ఎలా ఆఫ్ అవుతాయనే విషయాన్ని నిపుణులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. వీటిని ఉద్దేశపూర్వకంగా ఆపారా..? తిరిగి ఆన్ చేయడానికి ప్రయత్నించారా అనే అంశాన్ని వారు స్పష్టంగా చెప్పలేకపోతున్నారని వెల్లడించింది. స్విచ్‌లు ఆఫ్ అయితే మాత్రం ర్యాట్ ఎందుకు యాక్టివేట్ అయిందో చెప్పే అవకాశం ఉంది. అమెరికా అధికారుల అంచనాలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించింది. విమానంలోని జీఈ సంస్థకు చెందిన రెండు జెట్ ఇంజిన్లు సక్రమంగానే పనిచేస్తున్నట్లు పేర్కొంది. ఇంధనం సరఫరా చేసే స్విచ్‌లు ఆఫ్ అయి ఉంటాయని అమెరికా నిపుణులు అభిప్రాయ పడుతున్నట్లు పేర్కొంది. దీంతో టేకాఫ్ అయిన వెంటనే హఠాత్తుగా విమానం థ్రస్ట్‌ను కోల్పోయి ఉండొచ్చని పేర్కొంది. సాధారణంగా విమానం ఇంజిన్లను స్టార్ట్ చేయడం లేదా షట్‌డౌన్ చేయడానికి, కొన్ని అత్యవసర సందర్భాల్లో రీసెట్ కోసం వాడుతుంటారు. మరోవైపు భారత్‌కు చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రస్తుతం దీనిపై దర్యాప్తు చేస్తోంది. ప్రాథమిక నివేదిక అతిత్వరలో విడుదల కావచ్చన్న అంచనాలు ఉన్నాయి. అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ ప్రస్తుతం భారత దర్యాప్తునకు సహకారం అందిస్తోంది. అయితే, భారత ప్రభుత్వం ఇతర దేశాలకు డేటాను షేర్ చేయడంలో అభిప్రాయబేధాలున్నట్లు- వాల్‌స్ట్రీట్ చెబుతోంది. ఈ ప్రమాదంపై అమెరికా అధికారులు ఆ పత్రికతో మాట్లాడుతూ విమానం మోడల్, లేదా జీఈ ఇంజిన్లతో దుర్ఘటనకు సంబంధం లేదని దర్యాప్తు సూచిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు ఎఫ్ఏఏ లేదా బోయింగ్, జీఈలు ఎటువంటి సర్వీస్ బులెటిన్‌ను విడుదల చేయలేదన్నారు. మరోవైపు వైమానిక రంగానికి చెందిన పత్రిక 'ది ఎయిర్ కరెంట్' కూడా ఈ ప్రమాద దర్యాప్తు మొత్తం ఇంధన కంట్రోల్ స్విచ్‌ల చుట్టూనే తిరిగినట్లు పేర్కొంది. దర్యాప్తు ముందుకుసాగే కొద్దీ చేరే కొత్త సమాచారంతో ఈ అంచనాలు, అభిప్రాయాలు మారుతుంటాయని వెల్లడించింది. ఈ ప్రమాదంపై ఇప్పటివరకు జరిపిన విశ్లేషణ, దర్యాప్తు ఆధారంగా ఏఏఐబీ ప్రాథమిక నివేదిక రూపొందించింది. దాన్ని కేంద్ర పౌరవిమాన మంత్రిత్వశాఖతో పాటు సంబంధిత ఇతర అధికారులకు సమర్పించినట్లు ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. జూన్ 12న ఈ దుర్ఘటన చోటుచేసుకోగా.. ఆ మరుసటిరోజే ప్రమాదంపై దర్యాప్తునకు ఏఏఐబీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు-చేసింది. దీనికి ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్ నేతృత్వం వహిస్తుండగా.. ఏవియేషన్ మెడిసిన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిపుణులు, అమెరికాకు చెందిన నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ప్రమాదానికి గురైన విమానం నుంచి సేకరించిన బ్లాక్‌బాక్స్‌లను ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. అందులోని డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసి ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.

# బలూచీలో 9మంది ప్రయాణికుల కాల్చివేత



**లాహోర్ :** బస్సులో ప్రయాణిస్తున్న వారిలో తొమ్మిది మందిని కిందకు దించి దారుణంగా కాల్చి చంపారు. ఈ సంఘటన పాకిస్తాన్‌లోని అల్లకల్లోల బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో చోటుచేసుకుంది. ప్రావిన్స్‌లోని జోబ్ ప్రాంతంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం ప్రయాణీకుల బస్సు నుండి పంజాబ్‌కు చెందిన తొమ్మిది మంది ప్రయాణికులను దింపి.. తిరుగుబాటు-దారులు కాల్చి చంపారని అసిస్టెంట్ కమిషనర్ జోబ్ నవీద్ ఆలం తెలిపారు. క్వెట్టా నుండి లాహోర్‌కు వెళ్తున్న బస్సును ఆపి ప్రయాణికుల ఐడి కార్డులను తనిఖీ చేసి.. వారిలో తొమ్మిది మందిని కిందకు దింపి కాల్చి చంపారు. మృతులు పంజాబ్ ప్రావిన్స్‌లోని వివిధ ప్రాంతాలకు చెందినవారిగా గుర్తింపు. తొమ్మిది మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారని ఆయన అన్నారు.


# అత్యధిక జనాభా మనకో అసెట్

మానవ వనరులను వినియోగించుకోవాలి

జనాభా దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**అమరావతి- నేటి ప్రభాత సూర్య :**

జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. జనాభా భారం కాదు.. జనమే ఆస్తి.. అదే అతి పెద్ద పెట్టుబడిగా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు .. మొదటి సారి ఆంధ్రప్రదేశ్ లో జనాభా దినోత్సవం ఫోకస్ తో జరుగుతోంది.. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అని గురజాడ అప్పారావు చెప్పారు. దేశమంటే మనుషులు.. కష్టాలు.. సమస్యలు.. పరిష్కారం అన్నీ ఉంటాయి.. గురజాడ స్పూర్తితో ముందుకు వెళ్లాలి.. ఇద్దరు పిల్లలు ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అని నేనే చట్టం తీసుకొచ్చా.. కానీ, ఒక్కోసారి పాలసీలు మార్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.. ఇప్పుడు జనాభా భారం కాదు.. జనమే ఆస్తి అని చంద్రబాబు అన్నారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని సీఎం అన్నారు. గురజాడ చెప్పిన స్పూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ-చేయడానికి అర్హత లేదని గతంలో నేనే చట్టం తీసుకొచ్చా. జనాభా నియంత్రణ కాదు.. జనాభా నిర్వహణ చేయాలి. దీనిపై సూచనలు ఇవ్వాలని కోరుతున్నామంటే అదీ మార్పు. పరిస్థితులకు అనుగుణంగా పాలసీలు మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. మంచి పాలసీ ఏవిధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నాం. ప్రపంచ జనాభా



500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. ప్రత్యుత్పత్తి రేటు-2.1గా ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటు-ంది. మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు- 1.8గా ఉంది.. ఇది మెరుగుపడాలని సీఎం అన్నారు. జనాభా తక్కువుంటే అవసరాల నిమిత్తం ఇతర రాష్ట్రాలకి తరలి వెళ్తారు.. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలు ఉంటాయి.. జనాభా పెరిగితే పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి, అవకాశాలు ఉంటాయి అన్నారు సీఎం చంద్రబాబు.. ఇక, నేనెప్పుడూ మహిళా పక్షపాతిని.. ఆస్తిలో మహిళలకి సమానహక్కు కలిపించి ఎన్టీఆర్ మహిళల పక్షాన నిలబడ్డారు.. జనాభా నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.. త్వరలో జనాభా నిర్వహణపై డ్రాఫ్ట్ పాలసీ తీసుకొస్తామని వెల్లడించారు.. అయితే, మితి మీరిన నియంత్రణ చర్యలు వల్ల చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు.. ఇప్పుడు ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తాం అని చెప్పి 15 వేలు ఇస్తున్నాం అన్నారు.. జనాభా పెరుగుదల కోసం అందరు కృషి చేయాలి.. చైనా జనాభా నియంత్రణ వలన చాలా నష్ట పోయింది.. జనాభా పెరుగుదల కోసం అందరం మాట్లాడాలని సూచించారు. దక్షిణ భారత దేశంలో నియోజక వర్గాల సీట్లు- తగ్గుతాయని ఆందోళన చెందుతున్నాయి.. దానికి కారణం జనాభా నియంత్రణ చర్యలు... ఉమ్మడి కుటు-ంబాలను ప్రోత్సహించే పథకాలు అమలు చేయాలన్నారు సీఎం చంద్రబాబు.. నా తల్లి కట్టెల పొయ్యి మీద అన్నం వండి ఇబ్బంది పడింది.. అందుకే నా ఆడపడుచులకు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇచ్చాను.. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు.. శక్తి సామర్థ్యాల్లో మహిళలలు తక్కువ కాదు.. జనాభాలో 50 శాతం మహిళలు ఉన్నారు.. మహిళలకు గతంలో కూలీ తక్కువగా ఇచ్చే వారు.. ఆర్టీసీ బస్సులో కండక్టర్లు గా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాను అని గుర్తుచేశారు.. ఒకప్పుడు జనాభా నియంత్రణ అన్నాం.. కానీ ఇప్పుడు జనాభా నిర్వహణ అంటు-న్నాం.. తిరిగి ఉమ్మడి కుటుంబాలు రావాలి.. దాని కోసం ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి.. పెద్ద కుటు-ంబాలను ప్రోత్సహించే విధంగా పథకాలు తీసుకువస్తాం.. పాపులేషనే మనకు ఒక పెద్ద ఆస్తి.. జనాభా నే మనకు అతి పెద్ద పెట్టు-బడి.. ఇప్పుడు చాలా దేశాల్లో వయసు మళ్లిన వారే అధికంగా ఉన్నారు.. ఇప్పటి నుంచి భావి తరాల భవిష్యత్ కోసం జనాభా నిర్వహణ కోసం అందరు సహకరించాలి.. మొన్నటి వరకు ఫ్యామిలీ ప్లానింగ్ కోసం పని చేశాం.. ఇక పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం పని చేయాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యతో విద్యార్థులు ముందుకు వెళ్లాలి

**బిజెపి జిల్లా కార్యదర్శి అనిల్ రెడ్డి.**



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య(జూలై 11)**

క్రమశిక్షణతో కూడిన విద్యతో విద్యార్థులు ముందుకు వెళ్లి తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని బిజెపి జిల్లా కార్యదర్శి గోపిడి అనిల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చింతపల్లి మండల పరిధిలోని పీకే మల్లేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు టై, బ్యాడ్జి, బెల్ట్, ఐడి కార్డ్, షూల ను వారి సొంత ఖర్చులతో విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతి గదినుండే విద్యార్థి భవిష్యత్తు కు పునాదులు వేసుకోవడం జరుగుతుందన్నారు. మీ తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విధంగా వారిని గౌరవిస్తూ సమాజంలో ముందుకు వెళ్లాలన్నారు. బాల్య దశ నుండే ఉత్తమ విద్యాబుద్ధులు నేర్చుకుని పై చదువులలో రాణించాలన్నారు. విద్యతోపాటు ఆట పాటలు, క్రమశిక్షణ, సంఘ సేవ కార్యక్రమాల్లో కూడా భవిష్యత్తులో పాలుపంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. మునుముందు మన గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి తాను మరిన్ని సహాయ సహకారాలు అందిస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్, గణేష్, ఆర్.లక్ష్మి, ఎం. సుజాత పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయాలి



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య(జులై 11)**

మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు సంఘంలోని సభ్యులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏపీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం చింతపల్లి మండల పరిధిలోని( మాల్ )గొడకొండ్ల, వీటి నగర్ గ్రామాల్లో 1,2,3, సంఘబంధ సమావేశాల్లో ఇందిరా మహిళ శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ బంధంలోని పలువురు మహిళలను సన్మానించడం జరిగింది. సభ్యుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ సంఘం సభ్యులు బ్యాంకు నుండి పొందే రుణాలను ఎప్పటికప్పుడు చెల్లిస్తూ బ్యాంకులకు సహకరిస్తూ మరిన్ని రుణాలు పొందేందుకు మహిళా సంఘం సభ్యులు కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధి కోసం చేపడుతున్న పథకాలపై క్షుణంగా వివరించారు. ముఖ్యంగా వీఎల్ఆర్, బ్యాంకులోను, కిశోర బాలికలు, కిషోర్ బాలికలు, వృద్ధ మహిళా సంఘా లు, దివ్యాంగుల సంఘాల ఏర్పాటు గూర్చి పంచ సూత్రాలు పాటించి క్రమం తప్పకుండా మహిళలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, వివో బీ లు, ఈసీ మెంబర్స్, వివో ఏలు, సీసీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య**

శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో పక్కా సమాచారం మేరకు చింతపల్లి మండలం వింజమూరు గ్రామ శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు చింతపల్లి ఎస్సై తన సిబ్బందితో రైడ్ చేయగా ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి నాలుగు మోటార్ సైకిళ్ళు, నాలుగు సెల్ ఫోన్లు, 12200 రూపా యల నగదు స్వాధీనం చేసుకుని ఆవ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నామని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**మంచిర్యాల జిల్లా:నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 11:**



లక్షెట్టిపేట్ మున్సిపల్ పరిధిలోని మోదెల గ్రామం 6 వార్డులో శుక్రవారం రోజు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల 26 కుటుంబాలకు ఇండ్ల స్థలాల్లో భూమి పూజ చేసి,ముగ్గు పోశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల పథకం ప్రతి ఒక్క గ్రామాలకు చెందుతుందని అన్నారు అంతేకాకుండా ఇందిరమ్మ ఇల్లు వచ్చిన లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మంచిర్యాల జిల్లా శాసనసభ్యుడు అయినటువంటి ప్రేమ్ సాగర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాకం లచ్చయ్య ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ శాతరాజు రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చట్టాన్ని గౌరవించి బైక్ ర్యాలీని వాయిదా వేస్తున్నాం....

**మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**అభివృద్ధికి కేరాఫ్ రసమయి**



**కరీంనగర్ - నేటి ప్రభాత సూర్య గన్నేరువరం:**

డబల్ రోడ్డు పనులు జరగడం లేదని వెంటనే డబుల్ రోడ్డు వేయాలని ఈనెల 12న బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గన్నేరువరం నుండి గుండ్లపల్లి వరకు నిర్వహించనున్న బైక్ ర్యాలీని పోలీసుల సూచన మేరకు చట్టాన్ని గౌరవించి మరో నెల రోజులు వాయిదా వేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము డబుల్ రోడ్డు పనులు చేయాలని ఉద్దేశంతో ప్రజల కోరిక మేరకు బైక్ ర్యాలీ నిర్వహించడానికి సిద్ధమయ్యామని ఆ ఉద్దేశంతోటే పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందని, బదులుగా కాంగ్రెస్ నాయకులు అసభ్యకరమైన పోస్టర్ల ఆవిష్కరించి ఉద్రిక్త వాతావరణం ను సృష్టించారని ఆరోపించారు. వారి అధికార బలంతో అనుమతి లేకుండా చేయడం జరిగిందని అయినప్పటికీ. చట్టాన్ని గౌరవించి మరో నెల రోజులు కార్యక్రమాన్ని వాయిద వేస్తూ కాంగ్రెస్ నాయకులకు రోడ్డు పూర్తి చేయడానికి మరో నెల రోజులు సమయం ఇస్తున్నామని అప్పటికి పనులు పూర్తి చేయకపోతే అన్ని అనుమతులతో బైక్ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ రసమయి బాలకిషన్ అని అది ప్రజలు గుర్తిస్తారని అన్నారు. గడచిన పదేళ్లలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేసి గన్నేరువరం మండలాన్ని ఏర్పాటు చేసి కాలేశ్వర జలాలు తీసుకొచ్చిన ఘనత రసమయ బాలకిషన్ అని అన్నారు. ఇప్పటికైనా కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి పెట్టి తన హయాంలో మొదలుపెట్టిన అన్ని రోడ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తాను తీసుకొచ్చిన రోడ్లు, అభివృద్ధి పనులు పూర్తి చేసే వరకు ప్రజా క్షేత్రంలో పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంప వెంకన్న మాజీ జెడ్పిటిసిలు సిద్ధం వేణు, మాడుగుల రవీందర్, శేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పాకాల మైపాల్ రెడ్డి, లింగాలలక్ష్మణ్, నేత సుధాకర్, పుల్లెల లక్ష్మణ్ అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## అమ్మా భగవాన్ ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు

**శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్‌కు శాకాంబరీ**

**అలంకరణ పాదికాభిషేకం**



**కరీంనగర్ - నేటి ప్రభాత సూర్య గన్నేరువరం:**

మాదాపూర్ గ్రామ శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్ఞాన ప్రధాత, ముక్తి ప్రధాత, అవతార మూర్తులైన శ్రీ అమ్మభగవాన్ దివ్య పాదుకలకు సంపూర్ణ పాదుకాభిషేకం , వివిధ రకాల కూరకాయలతో శ్రీ మూర్తినీ అలంకరించారు. అమ్మ శాకంబరీ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా మంగళ హారతి ఇచ్చి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాదుకలకు పంచామృతాలతో భక్తులు అభిషేకించారు. పంచ ఫలాలు, పూలను సమర్పించారు. పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు పులిహోర ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మ సంస్థాపకుడు సతీష్ జి మాట్లాడారు. సకాలంలో వర్షాలు పడి రైతులందరికి పంటలు బాగా పండాలని జగన్మాత శ్రీ అమ్మ పరంజ్యోతి భగవతి పద్మావతి దేవి కి కూరగాయలతో శాఖంబరి అలంకరణ చేయడం జరిగిందన్నారు. లోక కళ్యాణం, ప్రజలందరికి శుభిక్షం కలగాలని వివిధ రకాల ప్రార్ధనలు చేశామన్నారు. శ్రీ భగవాన్ ఎప్పుడు చెబుతుంటారు ప్రార్ధన శక్తి ఏదైనా, దేనినైనా మార్చగలిగే పవర్ ఉంటుందని అన్నారు. భక్తులు పాదుకలను దర్శించుకున్నారు. వేడుకలలో జిల్లా ఇన్ చార్జి, ధర్మ సంస్థాపకులు సతీష్ రెడ్డి, తోట రామచంద్ర రావు, మంజు వాణి జి, రవికుమార్,ఓరుగంటి సంపత్, గ్రామ భక్తులు నారాయణరెడ్డి, గాజుల లక్ష్మణ్, మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్ కవిత






**కాసింపేట అంగన్వాడి కేంద్రం సుందరీకరణ .**

**అంగన్వాడి కేంద్రం లో ఫ్రైడే ప్రోగ్రాం.**

**కరీంనగర్ (గన్నేరువరం)-నేటి ప్రభాత సూర్య :**

లికాసింపేట మెయిన్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్వైజర్ కవిత హాజరై రికార్డులను పరిశీలించారు. అనంతరం చిన్నారులకు ఎత్తు బరువులు నమోదు చేయడం, గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించడం, రక్తహీనత కలిగిన వారికి సూచనలు సలహాలు ఇచ్చారు. అంగన్వాడి కేంద్రానికి మరమత్తులతో పాటు పెయింటింగ్ వేయించి , వివిధ రకాలైన గోడ బొమ్మలను వేసి సుందరీ కరణ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అరుణ్,అంగన్వాడి టీచర్ శ్యామల, ఏఎన్ఎం భూలక్ష్మి, ఆశ వర్కర్ రేణుక, మినీ సెంటర్ అంగన్వాడి టీచర్ రాజేశ్వరి, ఆయా అమృత, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు



**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య(జూలై 11)**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పాలన అందిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల పరిధిలోని తేదేడు గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల త్రాగు నీటి కోసం ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గ్రీన్ కో సోలార్ కంపెనీ వారు నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన గ్రీన్ కో కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు.అనంతరం గ్రామంలోని వివిధ కూడళ్లలో వన మహోత్సవం సందర్భంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లను అందించే అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం కామారెడ్డి లో బిసి డిక్లరేషన్కు కట్టుబడి ఉండి రాష్ట్ర, జిల్లా, మండలం యూనిట్లుగా బీసీలకు పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ తీసుకువచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పీటీసీలు అన్ని కైవసం చేసుకునేందుకు కార్యకర్తలు అంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ జిల్లా నాయకులు కాయితి జితేందర్ రెడ్డి, ఎంపీడీవో సుజాత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తీదేడు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ యాచారం యాదగిరి గౌడ్, మాజీ జెడ్పిటిసి జటావత్ హరి నాయక్ జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, ఎస్.కె బాబా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హనుమానాయక్, కేతావత్ శ్రీను నాయక్,గుండ్లపల్లి నర్సిరెడ్డి, గ్రీన్ కోర్ సోలార్ సొసైటీ యాజమాన్య సిబ్బంది, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు , గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బందికి రైన్ కోట్ల పంపిణీ



**కరీంనగర్ - నేటి ప్రభాత సూర్య:**

కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మైలారం గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు ముత్యాల జగన్ రెడ్డి మండలంలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బందికి రైన్ కోట్లు పంపిణీ చేశారు. స్థానిక శివాజీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నగునూరి శంకర్, తాళ్లపల్లి పరశురాం, బుర్ర శ్రీనివాస్, గడ్డం సుమిత్ రెడ్డి అధిక సంఖ్యలో బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ - నేటి ప్రభాత సూర్య:**

కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన పురస్కరించుకొని మండల బిజెపి అధ్యక్షుడు ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు విలాసాగరం రామచంద్రం, నాయకులు పుల్లెల రాము, అన్నాడి రామకృష్ణారెడ్డి, అటికం రామచంద్రం , బండి తిరుపతి, మచ్చ బాలరాజు, బోడ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య**



చింతపల్లి మండలం అనాజిపురం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా మారాయని చింతపల్లి మండల బి.ఎస్.పి పార్టీ అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు పూర్తయినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయడంలో జాప్యం చేస్తుందని మండిపడ్డారు. నిర్మాణాలు పూర్తయి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇండ్ల పంపిణీ గురించి పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. వర్షాకాలం కావడంతో ప్రస్తుతం నివసిస్తున్న ఇండ్లు శిథిలా వ్యవస్థకు చేరి వర్షానికి కురుస్తున్నాయని, ఎప్పుడు కూలిపోతాయో అన్న భయంతో నివాసితులు ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గతంలో ఎంపిక చేసిన అర్హుల జాబితా ప్రకారం ఇండ్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## వ్యవసాయ పొలానికి ఉన్న కంచెను ధ్వంసం చేసిన వ్యక్తులపై ఫిర్యాదు



**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ఇంచార్జ్ (వెంకటేష్)**

పోచారం గ్రామంలో పొలానికి అడ్డుగా వేసుకున్న కంచెను ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టపరింపైన చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వివరాలలోకి వెళ్తే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో మా యొక్క సర్వే నెంబరు 196 లో గల భూమికి అడ్డుకంచె 26 కడీలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసము చేశారు. ఈ విషయంపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో డోర్న కృష్ణ రెడ్డి తండ్రి పెంటా రెడ్డి వయసు 73 సంవత్సరాలు రిటైర్డ్ టీచర్ శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మా పొలం కు వేసుకున్న కంచెను ధ్వంసం చేశారని వంశమైన కడ్డీలు విలువ సుమారుగా 40,000/- నుంచి 50,000/- వరకు ఉంటుందని, ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు తాగిన మైకంలో చేసినట్లు పక్కన ఉన్న మద్యం బాటిల్లను ఆధారంగా అర్థమవుతుందని, నాకు జరిగిన ఈ అన్యాయానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# విద్యార్థులకు డైరీలు అందజేసిన ఉపాధ్యాయుడు కిషోర్ కుమార్



**ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (వెంకటేష్) జూన్ 11:** ఇబ్రహీంపట్నం మండలంలో పోల్కంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయు లు కిషోర్ తన స్వంత డబ్బులతో విద్యార్థులకు డైరీలను అందజేశారు. విద్యార్థులు బాగా చదివి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ప్రతి రోజు డైరీ రాయటం వలన పాఠశాలలో బోధించిన విషయాలు గుర్తుంచుకొని బాగా చదవటానికి దోహద పడతాయని తద్వారా క్రమశిక్షణ అలవృచుకోవచ్చు నని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్ భాస్కర్ రెడ్డి,ఉపాధ్యాయులు , పాతూరి శ్రీనివాస్ గౌడ్, దత్తాత్రేయ, ఇందిరా, గీత, అంబికా, అశోక్ కుమార్, రాములయ్య , జయ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు శుభవార్త

- యధావిధిగా సర్పంచ్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు ఉంటాయి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రకటన
- పోటీ చేసే అభ్యర్థుల్లో ఆనందోత్సవం
- యాచారం మండల కార్యాలయంలో అకస్మాత్తుగా తనిఖీ
- ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి
- రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ అయ్యప్పతో సమీక్ష





**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 11):** రంగారెడ్డి జిల్లాలో, యాచారం మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు, జడ్పిటిసి, ఎంపీటీసీ, యధావిధిగా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ప్రకటిం చారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లాలో మాడుగుల మండలం వివిధ అభివృద్ధి పనులకు హాజరయ్యారు, మాడుగుల నుండి యాచారం మండలం అకస్మాత్తుగా ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయం అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. భూభారతిలో 2054 రెవెన్యూ సమస్యలు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ సమస్యల పైన యాచారం తహసిల్దార్ అయ్యప్పతో జిల్లా కలెక్టర్ సమీక్షిం చారు. ఫార్మాసిటీ భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తున్నారు అని ఆరా తీశారు. రైతుల నుండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కార్యక్రమాన్ని నిర్వహించమని తాసిల్దారు కలెక్టర్ కు తెలిపారు. ఫార్మా రైతులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కోరారు. భూభారతులో తాసిల్దార్ కు, ఆర్డీవో పరిధిలో పరిష్కరించే ప్రయత్నం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రైతులకు తాసిల్దార్ పరిష్కరించ దశలో పాస్ బుక్కులో, కరెక్షన్స్, ఏవైనా సమస్యలు ఉన్నచో పరిష్కరించుకోవాలని దృష్టికి తీసుకొచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి :. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మండలంలో 440లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా కేవలం 317 మంది ఇందిరమ్మ ఇండ్ల ను ప్రారంభించినట్లు యాచారం ఎంపీవో శ్రీలత తెలిపారు. 82 మంది లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్ లో పూర్తి చేశారు. మిగతా 74 మంది ఇంద్రమ్మ ఇండ్లు వద్దని అధికారులకు తెలిపారు. మిగతావి 74 ఇంద్రమ్మ ఇళ్లను ఎవరైతే ఇంద్రమ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్నారో, వారికి ప్రపోజ్ చేసినట్లు చెప్పారు. మంతను కమిటీ హాల్ స్లాబ్ వరకు పూర్తి చేసినట్టు తెలిపారు. నంది వనపర్తి లో కమిటీ హాల్ ను శంకుస్థాపన చేశారు. అంగన్వాడి సెంటర్లు నల్లవెల్లి లో ( 2) పనులు ప్రారంభించారు. మాల్ లో ( 1) కమిటీ ఆలు ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పెండింగ్లో ఉన్న పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని అధికారులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాచారం తాసిల్దార్ అయ్యప్ప, ఎంపీ ఓ శ్రీలత, ఏపీఓ లింగయ్య, పంచాయతీరాజ్ ఏఈ వంశీ, హౌసింగ్ ఏఈ రేష్మ జూనియర్ అసిస్టెంట్ గోపాల్, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులకు ఘనంగా సన్మానం

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 11):** రంగారెడ్డి జిల్లాలో మాడుగుల మండలం లో తెలంగాణ రాష్ట్ర మంత్రులు కొమిటి రెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పలు అభివృద్ధి పనులు ప్రభుత్వ ఆసుపత్రి, రోడ్డు పనులు ప్రారంభించడానికి వెళుతున్న మంత్రులకు, అధికారులకు యాచారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ , యాచారం బస్టాండు లో ఎదురుగా ఆపి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సురేందర్ రెడ్డి, ఉప్పల భాస్కర్, మహమ్మద్ రన్ని, బిక్షపతి గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వరికుప్పల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

### చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్
### మున్సిపాలిటీలో హెల్త్ క్యాంప్ ప్రారంభం






**కొత్తూరు, ప్రభాత సూర్య (జులై 11)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికను పురస్కరించుకొని కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల సౌజన్యంతో ఉచిత వైద్య పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు.ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ బాలాజీ,కౌన్సిలర్స్ మాదారం నర్సింహా గౌడ్,జె అనిత శ్రీనివాస్ గౌడ్,సోమ్లా నాయక్,సి చంద్రకళ రాజేందర్ గౌడ్,పి మాదవి గోపాల్ గౌడ్, మెడికల్ ఆఫీసర్ డా. రాజేష్, ఎమ్ ఎల్ హెచ్ పి డాక్టర్లు, సి ఎచ్ ఓ నగేష్,వైద్య సిబ్బంది, మెప్మా సిబ్బంది మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెరువులోకి వ్యర్థాలు..... చేపలు మృతి




**షాబాద్: నేటి ప్రభాత సూర్య :** షాబాద్ మండలంలోని చందనవెల్లి గ్రామ పరిధిలో ఉన్న చెరువులో వ్యర్థాలు కలవడంతో చేపలు మృతి చెందాయి ఈ విషయం తెలుసుకున్న ముదిరాజులు ఆందోళన వ్యక్తం చేశారు చందన వెల్లి గ్రామ సమీపంలోని వెల్స్పన్ కంపెనీ నుంచి వచ్చే వ్యర్థాల విడుదల వలన చేపలను మృతి చెందాయని ప్రభుత్వం పట్టించుకుని వెంటనే అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కంపెనీపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

– షాబాద్ మండల్ రిపోర్టర్ సురేందర్

# రిజర్వేషన్ల సాధనకు సంబరాలు

### రాహుల్, రేవంత్ చిత్రపటాలకు పాలాభిషేకం





**షాద్‌నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్, అల్వాల దర్శన్ గౌడ్ (జూలై 11) :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు చారిత్రాత్మక 42% రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..ఇది మాట నిలబెట్టుకున్న నాయకుడి గొప్పతనాన్ని చాటిచెప్పే ఘట్టం. బీసీల ఆత్మగౌరవానికి పునాది వేసిన కాంగ్రెస్ ప్రభుత్వానిదే ఈ చారిత్రాత్మక గుర్తింపు అని అన్నారు. రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు న్యాయాన్ని అందించారని ప్రశంసించారు.ఈ కార్యక్రమాన్ని బీసీ సంఘం తాలూకా అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, కొంకళ్ల చెన్నయ్య, అగ్గనూరు బస్వం, గుండ్రాతి బాలరాజ్ గౌడ్, తిరుపతిరెడ్డి వెంకటేష్ గౌడ్, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు. విశేషంగా బీసీ సేన మహిళలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.


# కల్తీకల్లు ఘటన బాధాకరం.. మర్పల్లి విష్ణు బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు



హైదరాబాద్ నగరంలోకల్తీకల్లు బాధితుల సంఖ్య క్రమంగా రోజు రోజుకి పెరుగుతుంది కల్తీకల్లు తాగి ఇప్పటికే 9 మంది మరణించారు మిగతా 50 మంది పైగా బాధితులు ప్రాణాపాయ స్థితిలో నిమ్స్‌లో గాంధీ ఆసుపత్రిలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు . ఇంకా బాధితుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నది .కల్లు తాగే వారిలో నిరుపేదలైన రోజు కూలి పని చేసుకునేవారు పేద ప్రజలె ఉంటారు, ఎందుకంటే తమ కష్టం మరిచిపోవాలని రోజు కొంత కళ్ళు తాగాలనుకుంటారు కానీ ఇదే అదునుగా తీసుకొని వ్యాపారస్తులు కల్తీ దందాలకు పాల్పడుతున్నారు వ్యాపారస్తులు సహజ సిద్ధంగా తయారు చేసే తాటి ఈత కల్లులకు బదులుగా కెమికల్ రసాయనాలను ఉపయోగించి కళ్ళు తయారు చేస్తున్నారు వీటిలో ఆల్ప్రజూలం లాంటి నిద్ర మాత్రలు ఉపయోగించే మందులు మరియు డైజీపం అనే భయంకరమైన మత్తుమందులు ఈ కల్లు వ్యాపారస్తులకి ఎలా దొరుకుతున్నాయో అర్థం కావడం లేదు, మనుషులని నిద్రపుచ్చడానికి పనికివచ్చే ఈ మందులు ఇప్పుడు ఎన్నో జీవితాలను నాశనం చేస్తున్నాయి కృత్రిమ కల్లు తయారు చేస్తూ అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న మాఫియాల ఉక్కు పాదం మోపాలి , మత్తు మందు మోతాదుకు మించి కల్లులో కలపడం వల్ల నాడీ వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపుతుంది మానసిక స్థితి కోల్పోయి పిచ్చిగా ప్రవర్తిస్తుంటారు ఊపిరితిత్తులు కిడ్నీలు గుండె వంటి కీలక అవయవాలకూ మోతాదు ఎక్కువైతే బా ధి త ులు కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంది, దీనికి అలవాటు పడినవారికి పక్షవాతం ఫిట్స్ లాంటి వ్యాధులు వస్తాయి ఒక్కరోజు తాగక పోయినా పిచ్చి పట్టినట్లు ప్రవర్తిస్తారు , ఈ కల్తీ కల్లు వల్ల ప్రజల అనారోగ్యాలే కాదు ప్రాణాలే పోతున్నాయి. కల్తీ కల్లు నిషేదించాలి. ఈ కల్తీకల్లు ఘటనలను గతంలో ఎన్నో సార్లు చూశాం. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం పట్టు సాధించి కల్తీ మద్యం కల్తీకల్లు ధూమపానం గుట్కాలు డ్రగ్స్ లాంటివి రాష్ట్రంలో లేకుండా చేయాలి .అధికారులు నెలకు ఒకసారి శాంపిల్స్ సేకరించి ఏం మోతాదులో కలుపుతున్నారు చెక్ చేయాలి .ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ఆప్కారి అధికారులు గానీ పోలీస్ విభాగం గానీ విజిలెన్స్ అధికారులు గానీ ప్రభుత్వ అధికారులు గానీ నిత్యం నిఘ ఉండాలి.

# పుట్టినరోజు వేడుకలో ప్రభుత్వ కళాశాలకు విరాళం

### వ్యాపారవేత్త చందు సేవా మనసు



**షాద్‌నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్, (జూలై 11):** షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి సామాజిక బాధ్యతతో కూడిన దాతల సహకారం కొనసాగుతోంది. ఇందులో భాగంగా, ప్రముఖ వ్యాపారవేత్త చందు తన తమ్ముడు కుమారుడి తొలి పుట్టినరోజు సందర్భంగా రూ.52,000 విరాళాన్ని చెక్కు రూపంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అందజేశారు. ఈ సహకారం విద్యా అభివృద్ధిపట్ల ఆయన కు ఉన్న కట్టుబాటును ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, కొమ్ము కృష్ణ, పురుషోత్తం రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. నూతన కళాశాల భవనం నిర్మాణానికి ఇలాంటి విరాళాలు విద్యా రంగంలో ఓ విశిష్ట మార్పుకు దారి చూపుతాయని, యువత భవిష్యత్తుకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం, శ్రేయోభిలాషి దాతల తోడ్పాటుతో ప్రభుత్వ విద్యా సంస్థలు బలోపేతం అవుతున్నాయని అన్నారు.

# మందమర్రిలో 282 జీవోకు వ్యతిరేకంగా ఆందోళన



ప్రతులను దగ్ధం చేసిన కార్మికులు

**మందమర్రి :నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 11:** మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు 282 జీవోను వ్యతిరేకిస్తూ వినూత్న నిరసన చేపట్టారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో కార్మికులు 282 జీవో ప్రతులను దహనం చేస్తూ తమ వ్యతిరేకతను ప్రకటించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, "రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాయాలని చూస్తోంది. రోజు పదివేళల నుండి పన్నెండు గంటలు పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇది కార్మికుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీసే నిర్ణయం," అని పేర్కొన్నారు.

282 జీవోతో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులపై అధిక పని భారం పడుతున్నదని, ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి హెచ్చరికగా ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు కార్మికులు స్పష్టం చేశారు. కార్మికుల ఆవేదనను ప్రభుత్వం గమనించి, జీవోను పున:సమీక్షించాలని సీఐటీయూ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణపై అవగాహన, ర్యాలీ



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 11):** కేశంపేట్ మండల కేంద్రంలోప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కా ర్యక్రమం మెడికల్ ఆఫీసర్ డా. నిఖిత ఆధ్వర్యంలో, స్టాఫ్ సభ్యులు, ఆశా కార్యకర్తల చొరవ తో విజయవంతంగా జరిగింది.ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది గ్రామ ప్రజల్లో కుటుంబ నియంత్రణ విధానాలు, జనన మరణ నిష్పత్తి పర్యవేక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యత వంటి అంశాలపై చక్కటి అవగాహన కల్పించారు. ప్లకార్డులు, నినాదాలతో గ్రామ వీధుల్లో నిర్వహించిన ఈ ర్యాలీకి మంచి స్పందన లభించింది.జనాభా నియంత్రణతోనే అభివృద్ధి సాధ్యం %–% సంపత్తి పరిరక్షణ, సమాజ రక్షణ" అనే నినాదంతో ఈ దినోత్సవానికి అనుగుణంగా ప్రజల్లో చైతన్యం సృష్టించేందుకు ఈ కార్యక్రమం కీలకంగా నిలిచిందని ఆరోగ్య సిబ్బంది తెలిపారు.

# హనుమాన్ దేవాలయానికి మెయిన్ గేట్ కట్టించిన సహాయ దాత బైరంపల్లినర్సింలు



**షాబాద్: నేటి ప్రభాత సూర్య** షాబాద్ మండలం కక్కులూరు గ్రామంలో హనుమాన్ దేవాలయానికి నూతనంగా నిర్మిస్తున్న మెయిన్ గేట్ 'సెంట్రింగ్ మేస్త్రి బైనంపల్లి నర్సింలు' గారు బహుకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి గారు, సుదర్శన్ రెడ్డి, ప్రవీణ్, కృష్ణయ్య ,నరసింహులు బలరాం, రమేష్, గారు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పి పెట్రోల్ బంక్ వినియోగదారులకు ఆకర్షణీయ ఆఫర్‌లు - సిల్వర్ కాయిన్స్ లక్కీడ్రా




**మందమర్రి నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 12:** పట్టణంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ యజమాని కొంపల్లి రమేష్ వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించారు. పెట్రోల్ మరియు డీజిల్ వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆయన ప్రతి నెల లక్కీ డ్రా ద్వారా మూడు మంది విజేతలకు సిల్వర్ కాయిన్స్ అందించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "టూ వీలర్ యజమానులు ₹500, కారు యజమానులు ₹2000 విలువైన పెట్రోల్ లేదా డీజిల్ పోయించుకుంటే ఒక కూపన్ ఇవ్వబడుతుంది. ఆ నెల ముగిసిన అనంతరం లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేసి, వారికి సిల్వర్ కాయిన్లు బహుమతిగా అందించబడతాయి" అని వెల్లడించారు.గత నెల కస్టమర్ల కోసం ఇదే విధంగా లక్కీ డ్రా నిర్వహించి విజేతలను ప్రకటించినట్లు ఆయన చెప్పారు. ఈ ప్రత్యేక అవకాశం మూడు నెలల పాటు కొనసాగనుండగా, మిగతా రెండు నెలల్లో వినియోగదారులు ఈ ఆఫర్‌ను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.ఈ ఆఫర్ వినియోగదారుల్లో మంచి స్పందన కలిగిస్తుందని, మండలవ్యాప్తంగా ఇది వినూత్న ప్రయోగంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# పాఠశాలకు వెళ్తున్న విద్యార్థుల ఆటో బోల్తా - పలువురు విద్యార్థులకు గాయాలు




**మంచిర్యాల, జూలై 11 (ప్రభాత సూర్య ప్రతినిధి):** జిల్లాలోని జైపూర్ మండలం నర్వ శివారులో గురువారం ఉదయం ఒక ప్రమాదం చోటుచేసుకుంది. పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులతో వెళ్తున్న ఆటో ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి.ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన విద్యార్థులను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విద్యార్థులకు ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. కొంతమందికి స్వల్ప గాయాలు కాగా, ఒకరి పరిస్థితి మాత్రం స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు.విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. ఆటోలో అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్లు అనుమానిస్తున్నారు, వాహన నిబంధనలు పాటించడంలో తుడిపాటిగా ఉందా అనే కోణంలో విచారణ సాగుతోంది.ఈ ఘటన విద్యార్థుల రవాణా భద్రతపై ఆందోళన కలిగిస్తోంది. అధికారులు, స్కూలు యాజమాన్యం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి దశలో రెబ్బెనపల్లిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్



**మంచిర్యాల జిల్లా, జూలై 11 నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి:** దండేపల్లి మండలంలోని రెబ్బెనపల్లి గ్రామంలో జూలై 13న జరగనున్న బహిరంగ సభ ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే ప్రమ్ సాగర్ రావు గారు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గారు శుక్రవారం సాయంత్రం పరిశీలించారు.సభావేదిక నిర్మాణం, రోడ్డు, పార్కింగ్, రక్షణ, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల ఏర్పాట్లను వారు తిలకించి సంబంధిత అధికారులతో చర్చించారు. సభకి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్న దృష్టితో విభాగాల వారీగా పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, "ప్రజల కోసం జరుగుతున్న ఈ బహిరంగ సభ విజయవంతం కావాల్సిందే. అందుకే ప్రతి చిన్న అంశాన్ని స్వయంగా పరిశీలిస్తున్నాం. అధికారుల సహకారంతో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా సాగుతున్నాయి," అని పేర్కొన్నారు.కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, "బహిరంగ సభ పెద్ద ఎత్తున జరుగనుండటంతో ట్రాఫిక్, భద్రత, అత్యవసర వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించాం," అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వర్షానికి తడిసిపోతున్న తహసీల్దార్ కార్యాలయం

## తక్షణమే స్పందించాల్సిన పరిస్థితి

**మందమర్రి, నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జులై 11:** చెన్నూరు నియోజకవర్గం మంచిర్యాల జిల్లా చిన్న వానకే తడుస్తున్న తహసీల్దార్ కార్యాలయం – మరి భారీ వర్షం పడితే పరిస్థితి ఏమవుతుందో అనే భయంతో ప్రజలు, సిబ్బంది బాధపడుతున్నారు. మందమర్రి మండలంలోని తహసిల్దార్ గారి కార్యాలయంలో వరుణుడి ఉన్మాదం చిన్నమాట కాదు. పాత డిటి ఆఫీసును తాత్కాలికంగా తహసీల్దార్ కార్యాలయంగా మార్చడంతో, ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న సిబ్బంది తడిపోతున్న గదుల్లోనే విధులు నిర్వర్తిస్తున్నారు.ఆఫీసులో విలువైన కంప్యూటర్లు, ఫైళ్లు, సర్టిఫికెట్ పత్రాలు నీటికి గురవుతుండటమే కాదు, పైగా స్లాబ్ లోపల ఉన్న విద్యుత్ వైరింగ్‌లకు నీరు చేరితే ప్రాణాపాయం జరిగే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితిని చూసి ప్రజలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి ఒక్కరికి పని ఉండే ఈ కార్యాలయం ఇలా వర్షాలకు నిలువలేక పోతే, అభివృద్ధి పేరుతో జరిగే పనుల నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తక్షణంగా జోక్యం చేసుకుని కలెక్టర్ గారు, తహసిల్దార్ గారు చర్యలు చేపట్టాలని, కార్యాలయానికి మరమ్మత్తులు చేసి సురక్షిత వాతావరణం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ పరిస్థితిపై మలిదశ తెలంగాణ ఉద్యమకారులు, ఒరిజినల్ మాదిగ హక్కుల దండోరా



%–% మందమరి పట్టణ కమిటీ కన్వీనర్ శ్రీ కొలుగూరి విజయకుమార్ గారు స్పందిస్తూ, "ఈ కార్యాలయం నిత్యం ప్రజల అవసరాలకు నిలయంగా ఉండాలి. ఇలాంటి పరిస్థితుల్లో సిబ్బందికి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి," అని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డుప్రమాదాల నివారణకు పోలీసుల చర్య



**పశువులను రోడ్లపై వదిలిపెట్టొద్దని హెచ్చరిక**

**మంచిర్యాల:నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి. జులై 11:** మంచిర్యాల మరియు నస్పూర్ పట్టణాల్లో రోడ్డుప్రమాదాల సంఖ్య పెరుగుతుండటంతో ట్రాఫిక్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా పశువులను రోడ్డుపై వదిలేయడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతుండటంతో, పశువుల యజమానులకు పోలీసులు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.
రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ %దీ%. సత్యనారాయణ గారు తెలియజేసిన వివరాల ప్రకారం %–% పట్టణ ప్రాంత రహదారులపై తిరుగుతున్న ఆవులు, గేదెలు వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. ఇటీవలి కాలంలో ఈ కారణంగా కొన్ని ప్రమాదాలు చోటుచేసుకుని, ప్రజలు గాయాలపాలయ్యారు.
ఈ నేపథ్యంలో పోలీసులు స్పందించి రోడ్లపై సంచరిస్తున్న పశువులను పట్టి, చెన్నూరు మండలంలోని శివలింగపురం గోశాలకు తరలించినట్లు అధికారికంగా ప్రకటించారు.
పశువుల యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకుని తమ పశువులను రోడ్లపై వదిలిపెట్టకుండా చూడాలని, ఇతరుల ప్రాణాలు ప్రమాదంలో పడకుండా చొరవ చూపాలని కోరారు. ఇకపై రోడ్లపై కనపడే పశువులను నిర్ధాక్షిణ్యంగా గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు.

# అకాల వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల:నేటి ప్రభాతా సూర్య:ప్రతినిధి, జూలై 11:** అకాల వర్షాల నేపథ్యంలో మంచిర్యాల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి గారు హెచ్చరికలు జారీ చేశారు.ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని మంత్రి సూచించారు."అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదు. వరద ప్రాంతాల్లో నివసించే వారు ప్రభుత్వం నుంచి ఇచ్చే సూచనలు తప్పక పాటించాలి," అని మంత్రి పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌తో టెలిఫోన్ ద్వారా మాట్లాడిన మంత్రి గారు, వరదల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ప్రజల భద్రతకు ఎలాంటి లోటుపాటు లేకుండా చూసేందుకు రెవెన్యూ మరియు పోలీస్ శాఖల అధికారులకు అప్రమత్తంగా ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు."ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా నాకు నేరుగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చు," అంటూ తన వ్యక్తిగత నెంబర్ ద్వారా సంప్రదించేందుకు అవకాశం ఉన్నట్లు మంత్రి వెల్లడించారు.ప్రజల



సంక్షేమమే తన ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేసిన ఆయన, సహాయక చర్యల్లో సకాలంలో స్పందించేలా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిత్యవసర వస్తువులు, అందజేసిన యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త సంతోష్ యాదవ్**

**మర్రిగూడ-నేటి ప్రభాత సూర్య:** మర్రిగూడ మండలం అజ్జిలాపురం గ్రామానికి చెందిన మెగావత్ లచ్చిరాం నాయక్ ఇటీవల అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న (2006-07) పదో తరగతి బ్యాచ్ స్నేహితుడు బీఆర్ఎస్ యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ శుక్రవారం అజిలాపురం గ్రామానికి చేరుకుని లచ్చిరామ్ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు..మృతుడి కుటుంబ సభ్యులకు నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, 50 కేజీల బియ్యంతో పాటు రూ.5000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. మిత్రుడు లచ్చిరాం కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రామిడి వెంకట రమణారెడ్డి, అజిలాపురం పుల్లయ్య, మెగావత్ చందు నాయక్, చామకూర ముత్తు, వనపర్తి శంకర్, వల్లంల శ్రీశైలం, ముండ్ల వెంకటేష్, వడపల్లి గణేష్, ఇరగోనీ శ్రీను, కృష్ణ తదితరులు ఉన్నారు.

# భగత్ సింగ్ నగర్‌లో స్కూల్ బ్యాగుల పంపిణీ



**మంచిర్యాల, జూలై 11 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ భగత్ సింగ్ నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. యువత జనం కోసం అనే స్వచ్ఛంద సంస్థ, దాతల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 56మంది విద్యార్థులకు నూతన స్కూల్ బ్యాగులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజ్, తవక్కల్ విద్యాసంస్థల అధినేత, సీనియర్ లీడర్ అబ్దుల్ అజీజ్ స్కూల్ బ్యాగులను విద్యార్థులకు పంపిణీ చేశారు.విద్యే మన భవిష్యత్‌కు పునాది అనే దృష్టితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. పిల్లల్లో విద్యా చైతన్యం పెంపొందించేం దుకు, వారికి మద్దతుగా నిలవాలన్న సంకల్పంతో ఇటువంటి కార్యక్రమాలు మున్ముందు కొనసాగుతాయన్నారు.

# ఆదర్శ పాఠశాలలో హెల్త్ క్యాంపు



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య** చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సయ్యద్ ఇక్బాల్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు హెల్త్ క్యాంప్ నిర్వహించి విద్యార్థులకు హెల్త్ పరీక్షలు నిర్వహించి వ్యక్తిగత శుభ్రత, ఆహార నియమాలు, పరిసరాల శుభ్రత, పౌష్టికాహారం అదేవిధంగా సీజన్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో కావలసిన జాగ్రత్తలు చెప్పి మందులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆదర్శ పాఠశాల వసతి గృహంలో విద్యార్థినులను భుజిస్తున్న ఆహారాన్ని పరీక్షించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వై, రాణి,ఎమ్మెల్ హెచ్ పి యాస్మిన్, యాదగిరి, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టి డ్రైవ్‌లో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలి



**నేటి ప్రభాత సూర్య:** శేరిలింగంపల్లి డివిజన్ లోగల మస్జీద్ బండ మెయిన్ రోడ్డులో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్ లతో కలిసి 'రోడ్ సేఫ్టీ డ్రైవ్' లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత డ్రైవ్ ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించవచ్చని, సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారిం చవచ్చని అన్నారు. రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి, తద్వారా సురక్షితమైన రోడ్లను నిర్మించవచ్చని అన్నారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలి

**నేటి ప్రభాత సూర్య:** పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వన మహోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్‌లోని శిల్పా గార్డెన్స్ లో శేరిలింగం పల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో, చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శషిరేఖ తో, యూబీడి అధికారులతో, స్థానిక అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి శిల్పా గార్డెన్స్‌లోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యా ర్థులు పాల్గొని ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియ జేస్తూ ప్రతిఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వనమహోత్సవాన్ని చేపడుతు న్నామని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత శిఖరా లను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బయో డైవ రసిటీ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అమృత, మేనేజర్ యూసుఫ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, యూబీడి సూపెర్వైసోర్ గోపాల్, శిల్పా గార్డెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హరి కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గోపాల్, ట్రెజరర్ గణేష్, జాయింట్ సెక్రటరీ సురేంద్ర, మెంబర్స్ రామ్ కిషోర్, సురేష్, యూ.ర్ రావు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# క్రీడారంగం

## భారత వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్!

### జాతీయ మీడియాలో వార్తలు



భారత వన్డే జట్టు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ త్వరలో బాధ్యతలు చేపట్టబోతున్నారంటూ జాతీయ మీడియాలో వార్తలు వస్తుండడం భారత క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. శ్రీలంక జట్టుతో జరగబోయే వన్డే సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ వహిస్తాడని వార్తలు వస్తున్నాయి. అలాగే గిల్ కు టీ20 వైస్ కెప్టెన్సీని కూడా అప్పగిస్తారని ఊహాగానాలు వెలువడుతున్నాయి. దీనిపై ప్రస్తుత వన్డే కెప్టెన్ రోహిత్ శర్మతో బీసీసీఐ చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. టెస్టు క్రికెట్‌లో రోహిత్ శర్మ ఫామ్ కోల్పోవడంతో అతని టెస్ట్ కెరీర్ ముగియడం అనివార్యమని అంతా భావించారు. ఆస్ట్రేలియా పర్యటనలో పేలవ ప్రదర్శన తర్వాత ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్ శర్మ టెస్టుల నుంచి తప్పుకున్నాడు. కెప్టెన్‌గా రోహిత్ భారత్‌కు అనేక గొప్ప విజయాలను అందించినప్పటికీ బ్యాటర్‌గా టెస్టుల్లో అంత గొప్పగా రాణించలేకపోయాడు. 2027 ప్రపంచ కప్ ను దృష్టిలో ఉంచుకొని రోహిత్, కోహ్లీ వన్డేలలో కొనసాగాలని నిర్ణయించుకున్నారు. వన్డేలలో రోహిత్ శర్మ అద్భుతమైన రికార్డు కలిగి ఉన్నందున కెప్టెన్‌గా కొనసాగుతాడని అందరూ ఊహించారు. అయితే ఒక ప్రముఖ జర్నలిస్ట్ సోషల్ మీడియా వేదికపై చేసిన పోస్ట్ ప్రకారం.. టీమిండియా తదుపరి వన్డే సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు తెలిపారు. టెస్టుల్లో టీమిండియా పగ్గాలు చేపట్టిన గిల్.. రోహిత్ నుంచి వన్డే సారథ్య బాధ్యతలను కూడా తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ పోస్ట్ సోషల్ మీడియా వేదికగా వైరల్ అయింది. దీనిపై ప్రస్తుతం నెట్టింట జోరుగా చర్చ జరుగుతోంది. దీనికి చాలా మంది మద్దతు తెలపగా.. మరికొందరు ఆశ్చర్యపోయారు. ఈ లోపు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్ జట్టుతో జరిగే వన్డే సిరీస్‌కు తిరిగి రావాల్సి ఉంది. కానీ బీసీసీఐ, బీసీబీ పరస్పర నిర్ణయంతో ఈ సిరీస్‌ను వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ఈ సీనియర్ ఆటగాళ్లు నవంబర్‌లో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లినప్పుడు తిరిగి వన్డేలలో ఆడనున్నారు. ప్రపంచ కప్‌కు ముందు భారత్ కొన్ని వన్డేలు మాత్రమే ఆడనుంది. కాబట్టి ఈ స్టార్ ఆటగాళ్లు ఫిట్‌గా, ఫామ్‌లో ఉండటం వారికి పెద్ద సవాలుగా మారనుంది.





## ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు

### ఐదు వికెట్లు ఖాతాలో వేసుకున్న బుమ్రా.. ఇంగ్లాండ్ 387 పరుగులకు ఆలౌట్

లార్డ్స్ టెస్టులో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో రెండో రోజు 387 పరుగులకు ఆలౌటైంది. స్టార్ బ్యాటర్ రూట్ (104 పరుగులు) సెంచరీ సాధించాడు. బ్రెండన్ కార్స్ (56) జెమీ స్మిత్ (51) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. టీమ్ఇండియాలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అదరగొట్టాడు. ఐదు వికెట్లతో ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. నితీశ్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్ తలో 2, రవీంద్ర జడేజా 1 వికెట్ పడగొట్టారు. ఓవర్ నైట్ స్కోర్ 251-4తో రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ మరో 136 పరుగులు జోడించి చివరి ఆరు వికెట్లు కోల్పోయింది. ఇందులో బుమ్రా 4 వికెట్లు తీయగా, సిరాజ్ 2 వికెట్లు దక్కించుకున్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభమైన కొద్ది సేపటికే బెన్ స్టోక్స్ (44) ఔటయ్యాడు. దీంతో ఇంగ్లాండ్ సగం వికెట్లు కోల్పోయింది. ఇక వ్యక్తిగత స్కోర్ 99తో రెండో రోజు బ్యాటింగ్ కొనసాగించిన రూట్ మరో 5 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే కెరీర్‌లో 37వ టెస్టు సెంచరీ నమోదు చేశాడు. సెంచరీ తర్వాత కాసేపటికే రూట్‌ను కూడా బుమ్రానే పెవిలియన్ చేర్చాడు. రూట్ ఔటైన తర్వాతి బంతికే ఆల్ రౌండర్ క్రిస్ వోక్స్‌ను సైతం బుమ్రా బుట్టలో వేసుకున్నాడు. దీంతో 271 పరుగులకు ఇంగ్లాండ్ 7 వికెట్లు కోల్పోయింది. కానీ ఆ తర్వాత స్మిత్- కార్స్ మంచి పార్ట్?నర్?షిప్ చేయడంతో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ మళ్లీ నిలబడింది. దీంతో 353-7తో మంచి స్థితిలోనే ఇంగ్లాండ్ లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. లంచ్ తర్వాతి ఓవర్లోనే స్మిత్‌ను సిరాజ్ ఔట్ చేశాడు. ఆ వెంటనే జోఫ్రా ఆర్చర్‌ను బుమ్రా అద్భుత బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక చిలర్లో బషీర్‌తో కలిసి కార్స్ కాసేపు పోరాడాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ కంప్లీట్ చేశాడు. కాసేపటికి కార్స్‌ను సిరాజ్ ఔట్ చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. దీంతో పేస్‌కు అనుకూలమైన ఈ పిచ్‌పై 9 వికెట్లు ఫాస్ట్ బౌలర్లే పడగొట్టారు. ఒక వికెట్ స్పిన్నర్ (జడేజా)కు దక్కింది. తొలి రోజు ఒకే వికెట్ దక్కించుకున్న బుమ్రా, రెండో రోజు ప్రమాదకరంగా మారాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే రెండు కీలక వికెట్లు స్టోక్స్, రూట్‌ను పెవిలియన్‌కు పంపి టీమ్ఇండియాను గేమ్‌లోకి తీసుకొచ్చాడు. కాసేపటికే డేంజరస్ హ్యారీ బ్రూక్ (11)ను సూపర్ బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక లంచ్ తర్వాత ఆర్చన్‌ను పెవిలియన్ చేర్చి ఐదో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు.



## దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి

### గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు

గత ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా ఘోర పరాభవాన్ని చవిచూడడంతో బీసీసీఐ కొన్ని కఠిన నిబంధనలను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అందులో జట్టు విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు ఎక్కువ సమయం కుటుంబానికి కాకుండా ఆటకే కేటాయించాలని బీసీసీఐ స్పష్టం చేసింది. ప్రస్తుతం టీమిండియా ఇంగ్లండ్ జట్టుతో టెస్ట్ సిరీస్ ఆడుతోంది. ఈ టెస్ట్ సిరీస్ కు ముందు గంభీర్ తన తల్లికి అనారోగ్యం దృష్ట్యా స్వదేశానికి వచ్చి వెంటనే ఇంగ్లాండ్ చేరుకున్న సంగతి తెలసిందే. ఈ నేపథ్యంలో టీమిండియా ప్రధాన కోచ్ బీసీసీఐ నిబంధనలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఛతేశ్వర్ పుజారాతో జరిగిన ఇంటర్వ్యూలో కీలక అభిప్రాయాలను పంచుకున్నాడు. ఆటగాళ్లకు కుటుంబం ముఖ్యమే అయినా.. దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# సినిమా



## రేణూదేశాయ్ సర్జరీ గురించి నెట్టింట ఆసక్తి

2009లో పవన్ కల్యాణ్‌ను ప్రేమ వివాహం చేసుకున్న రేణు దేశాయ్, అకీరా నందన్, ఆద్య అనే ఇద్దరు పిల్లలకు తల్లయ్యారు. 2012లో వీరి వివాహ బంధానికి బీటలు వారాయి.. విడాకుల అనంతరం రేణు సినిమాలకు కూడా దూరమయ్యారు. అప్పటినుంచి తల్లిగా తన పాత్రను పోషిస్తూ పిల్లలకే ప్రత్యేక సమయం కేటాయించారు. అయితే రేణూ దేశాయ్‌కి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. రేణూ దేశాయ్ తాజాగా తన ఇన్‌స్టా స్టోరీలో కూతురు ఆద్యతో దిగిన పిక్ షేర్ చేస్తూ.. సర్జరీ తర్వాత నా ముద్దుల కూతురితో కలిసి డిన్నర్ డేట్‌కి బయటకు వెళ్లాను అంటూ క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ పోస్ట్ తర్వాత రేణూ దేశాయ్‌కి సర్జరీ జరగడమేంటి, ఆమెకు ఏమైందని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఇక రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల విరామం తర్వాత రవితేజ నటించిన 'టైగర్ నాగేశ్వరరావు' సినిమాలో నటించారు.



## పెళ్లంటే జీవితకాలపు బాధ్యత

### నటి శృతిహాసన్ ఆసక్తికర విషయాలు వెల్లడి

తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకునే నటి శ్రుతి హాసన్ పెళ్లి విషయంలోనూ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యతని అన్నారు. మరికొన్ని రోజుల్లో 'కూలీ'తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు.



## సాయిపల్లవి సీతకి సరిపోదంటా

ఇండియన్ సినిమా హిస్టరీలో భారీ బడ్జెట్‌తో రాబోతోంది రామాయణ మూవీ. రణ్‌బీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా, సాయిపల్లవి సీతగా కనిపిస్తున్నారు. నితేష్ తివారీ డైరెక్షన్‌లో వస్తోంది. దాదాపు రూ.900 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను బాలీవుడ్ నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ సాయిపల్లవిని పనిగట్టుకుని కొందరు నార్త్ యూట్యూబ్ ఛానెళ్లు, బాలీవుడ్ మీడియా వాళ్లు ట్రోల్స్ చేస్తున్నారు. సాయిపల్లవి సీత పాత్రకు సరిపోదంటూ తెగ పోస్టులు పెడుతున్నారు. కాజల్ రావణుడి భార్యగా, రకుల్ శూర్పనకగా నటిస్తున్నారంటూ ఒక ప్రచారం అయితే నడుస్తోంది.

## 25న సర్దార్ - 2 విడుదల

2012లో ప్రేక్షకుల ముందుకు వచ్చి నవ్వులు పంచిన సినిమా 'సన్ ఆఫ్ సర్దార్'కి కొనసాగింపుగా తెరకెక్కిన చిత్రం 'సన్ ఆఫ్ సర్దార్ 2'. అజయ్ దేవగణ్, మృణాల్ ఠాకూర్ ప్రధానపాత్రల్లో నటించిన ఈ సీక్వెల్ జులై 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా టీమ్ దీని ట్రైలర్‌ను విడుదల చేసింది. పంజాబీ అమ్మాయిగా సర్దార్‌తో కలిసి నవ్వులు పంచుతోంది మృణాల్. విజయ్ కుమార్ అరోరా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు.




Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.